ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
సోమవారం 11 మార్చి 2024

హరహర మహాదేవ

● అంబరాన్ని తాకిన అమరేశ్వరుని రథోత్సవం



అమరావతిలో కొలువైన బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వారి దివ్యరథోత్సవ సంబరం ఆది వారం అంబరాన్ని తాకింది. బాల చా ముండికా సమేత అమరేశ్వ ర స్వామి ఉత్సవమూ ర్తులను ప్రత్యే కంగా అలంకరించిన దివ్యరథం పై ఉంచారు. రథోత్స వాన్ని ఆలయ అధికారి వేమూరి గోపి, ఉత్సవ అధికారి సైదమ్మ బాయి టెంకాయ లు కొట్టి సాయంత్రం 4.53 గంటలకు ప్రారంభిం చారు. ఉత్సవమూర్తుల విగ్రహాలను పూజలు నిర్వహించి దివ్యరథం పైకి చేర్చారు. వేలాది మంది భక్తులు రథం మోకును పట్టుకుని శం భోశంకర సాంబశివ.. అంటూ రథాన్ని ముందు కు లాగుతూ కార్యక్రమా న్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. రథోత్సవానికి ముందు కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, మంగళవాద్యాలు భక్తులను అలరించాయి. డీఎస్పీ పర్యవేక్షణ లో సీఐలు, ఎస్ఐలు తమ సిబ్బంది తో కలసి విధులు నిర్వహిం చి రథోత్సవాన్ని ప్రశాంతంగా ముగించారు.

- అమరావతి



● రథోత్సవానికి హాజరైన భక్త జన సందోహం

ఆర్టీసీ బస్సులా.. వైసీపీ రథాలా?

- వైసీపీ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులు
- ఉన్నవన్నీ మేదరమెట్ల సభకే..
- ప్రయాణీకుల తీవ్ర ఇక్కట్లు
- ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు బలవంతంగా..
- శనివారం రాత్రి నుంచే బస్సులన్నీ తరలింపు
- విశాఖ, శ్రీకాకుళం జిల్లాల బస్సులు బాపట్ల గుంటూరు జిల్లాలకు..
- తిండీ తిప్పలు లేక డ్రైవర్ల అవస్థలు
- దోచేసిన ప్రైవేటు వాహనదారులు
- సీఎం సభ అంటే ప్రయాణం వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి

బాపట్ల జిల్లా మేదరమెట్లలో నిర్వహించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ ప్రయాణీకులకు చుక్కలు చూపించింది. జనసమీకరణకు ఆర్టీసీ బస్సులను విని యోగించారు. ఒక్క బస్సు కూడా లేకుం డా మొత్తం ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులన్నీ అద్దంకి బాట పడితే, దూర ప్రాంతాలకే కాకుండా, దగ్గర్లోని ఊర్లకు వెళ్లటానికి కూడా జనం అవస్థలు పడాల్సి వచ్చింది. సభ ఆదివారం అయితే, శనివారం రాత్రి నుంచే గ్రామీణ ప్రాంతాల బస్సు సర్వీసు లను రద్దుచేసి వైసీపీ భజనకోసం పంపే శారు. బస్సుల కొరతతో ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. గంటల కొద్ది బస్టాండ్‌లలో ప్రయాణీకులు పడి గాపులు కాశారు. ఆర్టీసీ బస్సులను సభకు పంపి తమను ఇబ్బందులకు గురిచేయడం దారు ణమని ప్రయాణీకులు విమర్శించారు.



నరసరావుపేట బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు ప్రయాణీకుల పాట్లు



మాచర్ల ఆర్టీసీ డిపోలో గంటల తరబడి వేచి ఉన్న ప్రయాణికులు



బస్సులు లేక ఆర్టీసీ ఆవరణలో కూర్చొని ఉన్న ప్రయాణికులు

నరసరావుపేట, తెనాలి, బాపట్ల, గుంటూరు, మార్చి 10: బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో ఆదివారం జరిగిన సీఎం జగన్ నిర్వహించిన సిద్ధం సభకు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా 601 బస్సుల ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్ల, పల్నాడుతో పాటు కొత్తగా ఏర్పడిన గుంటూరు జిల్లా నుంచి పల్లెవెలుగు సర్వీసులన్నీ సీఎం సభకే తర లించారు. దాంతో ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు చేరాలంటే ఆర్టీసీ బస్సుల్లేక ప్రత్యక్ష నరకాన్ని చవి చూశా రు. ఇదే సమయంలో ప్రైవేటు వాహనాల బాట పట్టా ల్సిన పరిస్థితి నెలకొంది. సభ ఆదివారం అయితే, శని వారం రాత్రి నుంచే గ్రామీణ ప్రాంతాల బస్సు సర్వీసు లను రద్దుచేసి వైసీపీ క్యాడర్ కోసం పంపేశారు. శని వారం తెనాలి బస్టాండ్‌కు వచ్చిన జనం ఒక్క బస్సు కూడా కనిపించకపోవటంతో చీకటిలో దిక్కుతోచక భయ పడిపోయిన పరిస్థితి. మహిళలు, చిన్నారులు తెనాలి, పొన్నూరు, రేపల్లె, బాపట్ల, చివరకు గుంటూరు ప్రధాన బస్టాండ్‌లోనూ నిరీక్షించాల్సి వచ్చింది. బస్టాండ్‌లలో కనీస వసతులు లేకపోవటం, దోమల తీవ్రత ఎక్కువగా ఉండటంతో శనివారం రాత్రే ప్రయాణికులు నరకం చూశారు. స్తోమత ఉన్నవారు అధిక రేట్లకు ఆటోలు మాట్లా డుకుని సొంత గ్రామాలకు చేరితే, చాలామంది బస్టాండ్ లలోనే నిద్రించాల్సి వచ్చింది. అయితే వీరికి ఆదివారం కూడా తిప్పలు తప్పలేదు. శనివారం రాత్రి 20 కి.మీటర్ల దూరానికి రూ.100 ఆటోలకు ఛార్జి చేస్తే, ఆదివారం రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేశారు. దీంతో పేదలకు ప్రయాణ కష్టాలు మోయలేని విధంగా మారా యి. సర్వీస్ ఆటోలయితే సాధారణ రోజుల్లో తీసుకునే ఛార్జికంటే రెండు నుంచి మూడురెట్లు అదనంగా పిండే శారు. ఇక స్కూల్ బస్సులయితే సరేసరి. ఒక్క బస్సును కూడా వదలేదు. సిబ్బంది లేరన్నా, బస్సు అంతదూరం వెళ్లటం కష్టమన్నా అవేమీ కుదరదంటూ అధికారులే బలవంతంగా బస్సులను బెదిరించి మరీ రప్పించుకున్నా రు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్ ఛార్జ్‌లు ఆయిల్ ఖర్చులు ఇచ్చి స్కూల్ బస్సులను జనా న్ని తరలించేందుకు తీసుకుపోతే, కొందరు మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా యాజమాన్యాలను ఇతర కారణాలు చూపి బెదిరించి మరీ తరలించుకుపోయారు. తీరా నియోజకవర్గంలోని ఒక ఇన్‌ఛార్జ్ అయితే ఏకంగా బెదిరింపులకే దిగారని యజమానులు ఆవేదన చెందారు. కనీసం ఆయిల్ ఖర్చులుకూడా ఇవ్వకుండా స్కూల్ వా రిపైనే భారం వేసిమరీ తీసుకుపోవటం కొసమెరుపు.

డ్రైవర్ల అవస్థలు అన్నీఇన్నీ కావు..

తెనాలి, పొన్నూరు, వేమూరు, రేపల్లె నియోజకవర్గా లకు ఎక్కువగా విజయవాడ డిపో బస్సులు వస్తే, కొన్ని విశాఖ డిపో, శ్రీకాకుళం డిపో బస్సులు కూడా వచ్చి చేరా యి. వీరు ఈ ప్రాంతానికి రావటానికి శనివారం ఉద యం నుంచే ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇక గుం టూరు, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన బస్సుల సిబ్బంద యితే ముందురోజు శివరాత్రి కావటంతో కోటప్పకొండ, క్వారీ, గోవాడ వంటి శైవక్షేత్రాలకు స్పెషల్ సర్వీసులకింద వెళ్లి, తెల్లవార్లూ నిద్రలేకపోయినా, అటువంటివారినీ నిర్దా క్షిణ్యంగా పంపారని ఆర్టీసీ కార్మిక సంఘాల ఆరోపణ. వీరికి గ్రామీణ ప్రాంతాలకు వెళితే రోడ్లపైనే జాగారం చెయ్యాల్సిన పరిస్థితి.

సింగడు అద్దంకి పోయాడు... వచ్చాడు

అద్దంకి సభకు భారీగా జనాన్ని సమీకరించి వైసీపీ బలం నిరూపించాలని తలిస్తే, బస్సులు మాత్రం జనం కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఇక్కడ సింగడు అద్దంకి పోనూపోయాడు.. రానూ వచ్చాడు అన్న సామెతలా బస్సులయితే వేలసంఖ్యలో పరుగులు పెట్టాయి కానీ, ఒక్కో బస్సులో కారులో పట్టినంతమంది జనం ఉండటం విశేషం. తెనాలి నియోజకవర్గం నుంచి మొదట 400 బస్సులు, పొన్నూరు నుంచి 250 బస్సులు, వేమూరు నియోజకవర్గం నుంచి 300 బస్సులు, రేపల్లె నుంచి 400 బస్సులు బయలు దేరుతాయని మొదట చెప్పినా, తర్వా త 130 నుంచి 150 బస్సులకే సరిపెట్టుకోవలసి వచ్చింది. కొన్ని నియోజకవర్గాల్లో అయితే వాటిలోనూ జనం ఎక్కిం చటం కష్టమైన పరిస్థితి.

ఇప్పుడు గుర్తొచ్చామా... కార్యకర్తల అసంతృప్తి...

మేదరమెట్లలో సిద్ధం సభకు తరలిరావాలన్న వైసీపీ అధిష్ఠానం పిలుపుపై క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఐదేళ్ళు అధికారం లో ఉన్న సమయంలో కార్యకర్తలను పట్టించు కోని అధిష్ఠానం ఇప్పుడు ఎన్నికలు సమీపించ గానే మేము గుర్తొచ్చామా అంటూ కొందరు సిద్ధం సభకు వెళ్ళకుండా దూరంగా ఉన్నారు.

పలు డిపోల నుంచి..

రేపల్లె పట్టణంలో ఆర్టీసీ డిపో నుంచి 70 బస్సులు తరలి వెళ్ళాయి నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలలోని బస్సులు కూడా నడి పా రు. పొన్నూరు నియోజకవర్గం నుంచి 15 వేల మందిని సమీకరించాలని అధికార పార్టీ నాయ కులు స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించి న్నట్లు సమాచారం. ఇందుకు తగ్గట్లుగా ఆర్టీ స బస్సులతో పాటు పలు పాఠశాలకు చెం దిన 150 బస్సులను పొన్నూరు నియోజక వర్గానికి కేటాయించారు. బాపట్ల డిపో పరిధిలో 44 సర్వీస్‌లు ఉన్నప్పటికీ ఒక్క సర్వీస్ కూడా ప్రయాణికుల అవసరాలకు కేటాయించలేదు.



పొన్నూరులో బస్సులు లేక ఆటో ఎక్కుతున్న ప్రయాణీకులు



తెనాలి బస్టాండ్‌లో సీట్ల కోసం ప్రయాణీకుల ఇక్కట్లు



గుంటూరు బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికుల ఎదురు చూపు

కన్నా... ఔదార్యం



ప్రయాణీకులకు చార్జీలు ఇచ్చి ఆటోలు, కార్లలో పంపిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మార్చి 10: సత్తెనపల్లిలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఔదార్యం చాటుకున్నా రు. ప్రకాశం జిల్లా మేదర మెట్లలో సిద్ధం సభకు సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నుంచి 43 బస్సులను తర లించారు. దీంతో సత్తెనపల్లిలో ఆర్టీసీ బస్సులు లేక తాలూకా సెంటర్‌లో ప్రయాణీ కులు ఇబ్బందులు పడ్డారు. అటుగా వెళ్తున్న కన్నా తన వాహనాన్ని ఆపి తాలూకా సెంటర్‌లో ప్రయాణీకులతో మాట్లా డారు. తాము వివిధ ప్రాంతాలకు వెళ్ళటం కోసం బస్సుల కోసం ఎదురు చూస్తున్నామని, బస్సులు రాకపోవటంతో ఆటోలో గుంటూరుకు రూ.వంద, నరసరావుపేటకు రూ.50 చెల్లించాల్సి వస్తుందని ప్రయాణీకులు కన్నా వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కన్నా ఆటోలను, కార్లను పిలిపించి సొంత డబ్బులు చెల్లించి అక్కడ ఆ సమయంలో ఉన్న ప్ర యాణీకులను గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ప్రజల సమ స్యలు సైకో ముఖ్యమంత్రికి పట్టవన్నారు. పది కిలో మీటర్ల దూరానికి సైతం హెలికాప్టర్‌లో వెళ్ళే ముఖ్య మంత్రికి ప్రజల సమస్యలు ఏం తెలు స్తాయని? ఆ యన ప్రశ్నించారు. లక్ష్మీతులసి కూడా తన కారులో వృద్ధులైన ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చారు.



తన కారులో ప్రయాణికుల ఎక్కిస్తున్న లక్ష్మీతులసి

ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో జనజాతరే..



గుంటూరులో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో ఆదివారం జనజాతరను తలపించింది. గుడారాల పండుగ ఆదివారం ముగియటంతో పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. అసలే ఉన్న బస్సులే సరిపోని పరిస్థితి నెలకొంటే ఇక బస్సులన్నీ సీఎం సభకు తరలించటంతో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. గోరంట్ల నుంచి ప్రైవేటు వాహనాలతో బస్టాండ్‌కు చేరుకున్న ప్రయాణీకులు రాత్రంతా బస్సుల కోసం ప్రయాణీకులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. గుంటూరు జిల్లా నుంచి 193 సర్వీసులు తరలిస్తుండగా గుంటూరు-1 డిపో నుంచి 64, గుంటూరు-2 డిపో 44, తెనాలి 40, మంగళగిరి 23, పొన్నూరు 22 సర్వీసులను సీఎం సభకు కేటాయించారు. మంగళగిరి డిపో పల్లెవెలుగు సర్వీ సులు ఉన్నవే 24 అందులో 23 సర్వీసులు కేటాయించేశారు. గుంటూరు-1 డిపోలోనూ 65 పల్లె వెలుగు సర్వీసులుండగా అందులో 64 బస్సులు తరలించి ప్ర యాణీకులను గాలికి వదిలేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రతి బస్సుకు 12 వేలు..

సిద్ధం సభకు వచ్చేవారికి ప్రతి బస్సుకు రూ.12 వేల చొప్పున అందించినట్లు సమాచారం. బస్సులో ఎంతమంది వచ్చినా రూ.12 వేలతో సర్దుకోవాల్సిందే, కొన్నిచోట్ల ఒక్కొక్కరికి రూ.500, భోజనం అందించినట్లు గ్రామాల్లో ప్రచారం జరుగుతున్నది. ఈవిధం గా సిద్ధ సభకు మద్యం, డబ్బులు, భోజనం పంపిణీ చేసి తరలించారు.

దేవుని స్తుతిస్తే అధిక మహిమ

● హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షులు అబ్రహాం సందేశం
● ముగిసిన గుడారాల పండుగ



సందేశమిస్తున్న హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహాం

గుంటూరు(తూర్పు), మార్చి10: వాక్యాన్ని ధ్యానించాలి, ఇంటింటికి చెప్పాలి, అప్పుడే ఏసయ్య హృదయాన్ని తాకుతాడు అని హోసన్న మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహాం సందేశమిచ్చారు. గోరంట్ల సమీపంలో హోసన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 47వ అంతర్జాతీయ గుడారాల పండుగ ఆదివారం మధ్యాహ్నాం ముగిసింది. చివరి రోజు ప్రార్థనలను పాస్టర్ జేమ్స్ ప్రారంభించారు. మనసు హిమం వలే పరిశుద్ధంగా ఉండాలి, క్రీస్తు మాటలు సువాసన కలిగి ఉన్నాయి, క్రీస్తు మనలను సువర్ణంగా మార్చును అని చీఫ్ పాస్టర్ జాన్‌వెస్లీ సందేశమి చ్చారు. తొలుత హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్లు, సిస్టర్లు పరలోక తేజస్సు అనురాగ పూర్ణుడా, గోత్రపు సింహమా అనే స్తుతి గీతాలు అలరించాయి. హోసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షుడు అబ్రహాం ముగింపు సందేశానిస్తూ దేవుని మహిమ అధికంగా మనుషులపై ఉందని వా క్యోపదేశం చేశారు. గుడారాల పండుగకు వచ్చి న భక్తులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవా లని ఆయన ఆకాం క్షించారు. ఈ సందర్భంగా గుడారాల పండుగ విజయ వంతం అయ్యేందుకు సహకరించిన ప్రభుత్వ శాఖలను నిర్వాహకులు, పాస్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ము గింపు కార్యక్రమంలో భాగంగా పాస్టర్లు ప్రాం గణమంతా తిరుగుతూ విశ్వాసులకు క్రీస్తు ఆశీ ర్వచనాలను అందించారు. గుడారాల పం డుగ ముగియడంతో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది విశ్వాసులు తమ స్వస్థలాలకు బయలుదేరి వెళ్లారు.



హాజరైన విశ్వాసులు

గుంటూరు - గుంతకల్లు రైల్వే డబ్లింగ్‌లో...
నాలుగు సెక్షన్లు జాతికి అంకితం

● 12న వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న పీఎం మోదీ
● పశ్చిమ వైపున కోచ్ రెస్టారెంట్ అందుబాటులోకి తీసుకురానున్న రైల్వే

గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): గుంటూరు - గుంతకల్లు రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో నిర్మాణం పూర్తి అయిన నాలుగు సెక్షన్లను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఈ నెల 12వ తేదీన ఆయన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. సాతులూరు - మునుమాక మధ్యన 16 కిలోమీటర్ల పొడవునా రూ.144 కోట్లతో రెండో రైలు మార్గం నిర్మాణం జరిగింది. ఇందు కోసం సాతులూరులో పొడవైన లూప్ కూడా నిర్మించారు. శావల్యాపురం - చీకటీగలపాలెం మధ్యన 17 కిలోమీటర్ల పొడవునా రూ.153 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశారు. జగ్గంబొట్ల కృష్ణాపురం - గిద్దలూరు మధ్యన 25 కిలోమీటర్ల పొడవునా రూ.225 కోట్లు, తర్లుపాడు - జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్యన 21 కిలోమీటర్ల పొడవునా రూ.189 కోట్ల ను రెండో మార్గం కోసం ఖర్చు చేసి పూర్తి చేశారు. దీంతో గుంటూరు నుంచి గిద్దలూరు వరకు రెండో రైలుమార్గం అందుబాటులోకి వచ్చింది.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఎం ఎం రామకృష్ణ

గిద్దలూరు - దిగువమెట్ట సెక్షన్ కూడా శరవేగంగా నిర్మాణం జరుగు తుందని, ఆ తర్వాత దిగువమెట్ట - నంద్యాల మధ్యన డబ్లింగ్ చేస్తామని డీఆర్ఎం చెప్పారు. కాగా పూర్తి అయిన నాలుగు సెక్షన్లను ప్రధాని మోదీ మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభిస్తారన్నారు.

ఇవికాక తుమ్మలచెరువులో నిర్మించిన మెస్సర్స్ చెట్టినాడ్ సిమెంట్స్ కార్పొరేషన్ ప్రైవే టు లిమిటెడ్ గతి శక్తి కార్గో టెర్మినల్, తిప్పర్తిలో నిర్మాణం చేసిన మెస్సర్స్ సాయిబా లాజీ వేర్‌హౌసింగ్, లాజిస్టిక్స్ ప్రైవేటు లిమి టెడ్ జీసీటీని కూడా ప్రధాని ప్రారంభిస్తారు. వీటి వలన పెద్దఎత్తున సరుకు రవాణ జరిగి రైల్వేకు ఆదాయం సమకూరుతుందని డీఆర్ ఎం పేర్కొన్నారు. అలానే రేపల్లె, గుంటూరు, నరసరావుపేట, కంభం, గిద్దలూరు, నంద్యాల, నల్గొండలో ఏడు ప్రదేశా లలో ఒన్ స్టేషన్ ఒన్ ప్రొడక్ట్ అవుట్‌లెట్లను కూడా పీఎం ప్రారంభిస్తారని చెప్పారు. గుంటూరు రైల్వేస్టేషన్ పశ్చిమ వైపున నూతనంగా సకల హంగులతో నిర్మించిన కోచ్ రెస్టారెంట్‌ని కూడా మంగళవారం ప్రారం భించనున్నట్లు చెప్పారు సమావేశంలో డీసీఎం కమలాకర్‌బాబు, సీనియర్ డీఈఎన్ వెస్టు గౌతం పాల్గొన్నారు.



దహనం అవుతున్న తుఫాన్ వాహనం, ద్విచక్రవాహనం

పోలీసు స్టేషన్‌లో అగ్నిప్రమాదం

● దహనమైన వాహనాలు.. ● పోలీసుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం ?

నరసరావుపేట, మార్చి 10: నరసరావుపేట రూరల్ పోలీసు స్టేషన్ అవరణలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు దహనమయ్యాయి. ఒక జీపు, ద్విచక్రవాహనం అగ్నికి అహుత య్యాయి. పోలీసుల నిర్లక్ష్యం వలనే ఈ ప్రమాదం జరిగిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మునిసిపల్ రైతుబజారు స్థలాన్ని పోలీసుస్టేషన్ ఆవ రణగా వినియోగించుకుంటున్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వహనాలను ఇక్కడ ఉంచారు. స్టేషన్ పక్కన ఉన్న చెత్తకు నిప్పు అంటుకుంది. దీనిని పోలీసులు గమనించకపోవడంతో మంటలు వాహనాలకు అంటుకున్నాయి. రెండు వాహనాలు పూర్తిగా దహనమయ్యాయి. ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి వచ్చి మంటలను ఆర్పి వేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే ఇంకా అనేక వాహనాలు ఉన్నాయి. సకాలంలో మంటలు ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయింది.

మట్టి పాలవుతున్న వాహనాలు .. రూరల్‌స్టేషన్ అవరణలో వివిధ కేసుల్లో సీజ్‌చేసిన వాహనాలు పదుల సంఖ్యలోనే ఉన్నాయి. ఎన్నోనెలలు ఆరు బయట పడేయడంతో అవి మట్టి పాలవుతున్నాయి. సీజ్ చేసిన వహనాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసుశాఖ వాటివిషయంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పోలీసులకు పట్టుబడితే వాహనంపై ఆశలువదుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అగ్నిప్రమాదంలో దహనమైన వాహనాలకు సంబంధించిన యజమానులకు పోలీసుశాఖ పరిహారం చెలించాల్సి ఉంటుందంటున్నారు. ప్రమాదంలో రూ.6 లక్షల మేర నష్టం వాటిల్లి ఉంటుందని అంచానా.




గుంటూరు రైల్వేస్టేషన్‌లో రైలు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులు

గుంటూరు రైల్వేస్టేషన్ రైళ్లలో రద్దీ


గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ఒకవైపు వైసీపీ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులన్నీ వెళ్లిపోవడం... మరోవైపు గుడారాల పండగకు వచ్చిన యాత్రీకులు తిరుగుముఖం పట్టడంతో ఆదివారం రైళ్ల రద్దీగా మారాయి. దీనికి తోడు రెగ్యు లర్‌గా ప్రయాణించే 12రైళ్లను రైల్వేశాఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ మెయిన్‌టెనెన్స్ పనుల పేరుతో రద్దు చేయడం కూడా రద్దీగా కారణంగా మారింది. ఆదివారం సాయంత్రం విజయవాడ- లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ విజయవాడలోనే ఫుల్ అయిపోయి గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోగా అందులో ఎలాగోలా కాలుపెట్టి హైదరాబాద్ వెళ్లేందుకు వందలసంఖ్యలో ప్రయాణీకులు ఎక్కారు. దీంతో రిజర్వుడ్ బోగీలు జనరల్ బోగీలను తలపించాయి. అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. నరసరావుపేట మార్గంలో ప్రయాణించే తిరుపతి, కాచీగూడ, హుబ్లీ, బెంగళూరు రైళ్లలోనూ రద్దీ తలెత్తింది.

పసిడి పంటగా పసుపు!



● క్వింటాల్ రూ.15 వేలకు చేరువగా ధర
● పదమూడేళ్ల తర్వాత రూ.13 వేలు దాటిన వైనం
● రూ.17 వేలు పెరగవచ్చని నిపుణుల అంచనా..
● విక్రయానికి త్వరపడుతున్న సాగుదారులు

దుగ్గిరాల, మార్చి 10: పసుపు క్వింటాల్ ధర రూ.15 వేలకు చేరువవుతుండటంతో అన్నదాత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వారంలో అత్యధికంగా క్వింటాల్ ధర రూ.13,900 వరకూ పలికింది. 2010లో రికార్డుస్థాయిలో క్వింటాల్ రూ.16 వేలు పలికింది. నానాటికి తగ్గుతూ గతేడాది వరకూ క్వింటాల్ రూ.4,500 వేలకు మించి ధర పలకలేదు. ప్రస్తుతం బయటి మార్కెట్‌లో ఇప్పటికే క్వింటాల్‌కు రూ.14,500 వరకూ పలుకుతోంది. దీంతో సంప్రదాయ పంటగా సెంటిమెంట్‌గా పసుపు సాగును కొనసాగించిన రైతులు పెరిగిన ధరతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



దుగ్గిరాల యార్డులో అమ్మకానికి సిద్ధం చేసిన పసుపు రాసులు

స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గతేడాది వరకూ 1000 బస్తాల పసుపు విక్రయాలు మొత్తం మీద నెల రోజులు కూడా జరగలేదంటే అతిశయోక్తిలేదు. కాగా గతేడాది డిసెంబర్ నుంచి ధర పెరుగుతుండటంతో విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ధర పెరుగుదల ఇదేవిధంగా కొనసాగితే క్వింటాల్ రూ.17 వేల వరకూ చేరుకోవచ్చునని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే పసుపు రైతులు పంటను తవ్వడం ప్రారంభిస్తున్నారు. మార్కెట్‌కు కొత్త పసుపువస్తే ధరలు తగ్గుతాయేమోనన్న భయంతో త్వరితగతిన తమ పంటను యార్డుకు తీసుకువచ్చి విక్రయించేందుకు రైతులు పూనుకుంటున్నారు. ప్రస్తుతం దుగ్గిరాల మార్కెట్‌యార్డు పరిధిలో యార్డు, సెంట్రల్ వేర్‌హౌస్, ఇతర కోల్డ్ స్టోరేజిలలో కలిపి దాదాపు లక్ష బస్తాల వరకూ పసుపు నిల్వలున్నాయని చెబుతున్నారు. కొత్త పసుపు యార్డుకు వచ్చిన ప్పటికీ ప్రస్తుతం మార్కెట్ డిమాండ్‌కు సరిపడా సరుకువచ్చే అవకాశంలేదని చెబుతున్నారు. ఈనేపథ్యంలో ధర మరింత పెరగ వచ్చునని రైతులు ఆశాభావంతో ఉన్నారు.

దేశవ్యాప్తంగా వివిధమార్కెట్లలో పసుపు ధరలు ..

మహారాష్ట్రలోని శాంగ్లిలో పసుపు క్వింటాల్‌ధర రూ.17,600, తమిళనాడు ఈరోడ్‌లో క్వింటాల్ రూ.17,400, కడపలో క్వింటాల్ ధర రూ.14,100, నిజామాబాద్ మార్కెట్ క్వింటాల్ రూ.15,325 వరకూ పలుకుతున్నాయి.

ఎమ్మెల్యే బొల్లా .. తంగిరాల డ్యామ్ ఎక్కడ ?

● గత ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డగోలు హామీలు
● మోసం చేసిన బ్రహ్మనాయుడుని ప్రజలు నిలదీయండి
● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు
● గుండ్లకమ్మ నదిపై డ్యామ్ వెతుకుతూ వినూత్న నిరసన

నూజెండ్ల, మార్చి 10 : 'గుండ్లకమ్మ నదిపై తంగిరాల వద్ద డ్యామ్ కట్టడమే నా ఆశయమని గత ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొల్లా.. తంగిరాల డ్యామ్ ఎక్కడ?' అంటూ టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు ప్రశ్నించారు. అడ్డగోలు హామీలతో మోసం చేసిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుని గ్రామాల్లోకి రానీయకుండా పొలమేరల వద్దే నిలవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఆదివారం మండలంలోని తంగిరాల సమీపంలో గుండ్లకమ్మ నది పై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నిర్మిస్తానన్న 'డ్యామ్‌ను వెతుకు దాం' అనే వినూత్న నిరసన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు టీడీపీ, జనసేన నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మోస పూరిత హామీలిచ్చి నెరవేర్చని ఎమ్మెల్యే బొల్లా నిజ స్వభావాన్ని ప్రజలకు తెలియజేసేందుకే ఈనిరసన కార్యక్ర మాన్ని చేపట్టామన్నారు. రైతులకు, వినుకొండ ప్రజలకు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు చేసిన అన్యాయాలు, అక్రమాలపై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వపాలనలో రూ.640కోట్లు వాటర్‌గ్రిడ్ నిధులు మంజూరు కాగా కాంట్రాక్టర్ల నుంచి 25 శాతం కమిషన్‌ను బ్రహ్మనాయుడు డిమాండ్ చేయటంతో వారు పారిపోయారన్నారు. మీ ఎన్నికల హామీలపైన వంద పరిశ్రమలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇంజనీరింగ్ కళాశాలలు వినుకొండ ప్రాంతంలో ఎక్కడ ఉన్నాయన్నాయని ప్రశ్నించారు. కంభంపాడు, ఉప్పలపాడు, ములకలూరు గ్రామాల్లోని భూములకు సాగునీరు అందించేందుకు ఐదు లిఫ్ట్ ఇరిగేషన్‌లు మంజూరైనా ఎందుకు నిర్మించలేదని నిలదీశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యంగా అన్ని గ్రామాలకు రక్షిత తాగునీరు అందిస్తామన్నారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం ద్వారా, వరికపుడిసెల ప్రాజెక్టు నిర్మాణంతో వినుకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పేదలకు, రైతులకు అండగా ఉంటా మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ముంద్రు సుబ్బారావు, ఎం మురళీకృష్ణయాదవ్, వీ.పేరయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, గంగినేని చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రావుల మల్లేశ్వరరావు, మేదరమెట్ల అనీల్ కుమార్, నిడమానూరి శ్రీను, చింతా ఆదిరెడ్డి పాల్గొన్నారు.



డ్యామ్ ఎక్కడా అని వెతుకుతున్న జీవీ ఆంజనేయులు, టీడీపీ, వైసీపీ నేతలు

వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడండి

● రానున్న ఎన్నికల్లో వైసీపీ నేతలను ఇంటికి సాగనంపండి
● టీడీపీ, జనసేన బాపట్ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బాపట్ల, మార్చి10 : వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేం దుకు, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీ నేతలను చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపాలని టీడీపీ, జనసేన బాపట్ల నియోజక వర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. బాపట్ల నియోజకవర్గం నుంచి హైదర్‌బాద్ వెళ్ళి అక్కడ నివాసం ఉంటున్న బాపట్ల నియోజకవర్గ వాసులతో ఆదివారం నరేంద్రవర్మ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. హైదరాబాద్, మియాపూర్ ప్రాంతంలో నిర్వహించిన ఈసమావేశంలో టీడీపీ, జనసేన నేతలతో పాటు ఆయా ప్రాంతాలలో ఉంటున్న 1500 మంది బాపట్లవాసులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సమావేశాన్ని ప్రారంభించిన నరేంద్రవర్మ మా ట్లాడుతూ.. బాపట్ల భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటు వేసి తనను గెలి పించాలని కోరారు. రాబోయే 5 సంవత్సరాలు ఒక మంచి వ్యక్తికి ఓటువేశాం అనేలాచేస్తానని, అవినీతిలేని పాలనతో ప్రజలకు సుపరి పాలన అందిస్తానని వేగేశన హామీనిచ్చారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉంటున్న బాపట్ల నియోజకవర్గ వాసులంతా ఎన్నికల సమయంలో బాపట్లకు వచ్చి తనకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంక టశివన్నారాయణ, రాష్ట్రతెలుగు ప్రొపెషనల్‌వింగ్ అధ్యక్షురాలు పొద పాటి తేజస్విని, వేగేశన రాధాకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులపై వైసీపీ మూక దాడి

● మహాశివరాత్రి తిరునాళ్ళలో ప్రభల అడ్డగింత
● ఆపై కర్రలతో దాడి .. ఆరుగురికి తీవ్ర గాయాలు
● ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులు

చెరుకుపల్లి, అమృతలూరు, మార్చి 10: రాష్ట్రంలో జనసేన, టీడీపీ కూటమిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు దాడులకు ప్రేరేపిస్తు న్నారనటానికి ఇది ఒక నిదర్శనం. మహాశివరాత్రి సందర్భంగా మ ండలంలోని పొదిలివారం గ్రామానికి చెందిన జనసైనికులు గోవాడ తిరునాళ్ళకు ప్రభలతో వెళ్ళగా ప్రభను శ్రీబాల కోటేశ్వరస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న సమయంలో వైసీపీకి చెందిన వారు వారి ప్రభలతో జనసేన ట్రాక్టర్‌లకు అడ్డు తగిలారు. ఆ క్రమంలో జన సైనికులు వైసీపీ శ్రేణులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోలేదు. పరుష పదజాలంతో మాట్లా డుతూ, కర్రలతో జనసైనికులపై దాడిచేశారు. వైసీపీ మూకల దాడిలో జనసేనపార్టీకి చెందిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసు పికెట్‌కు కూతవేటు దూరంలో ఘర్షణ జరుగుతున్నా పోలీ సులు చూస్తుండి పోయారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దాడిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. అనంతరం తమ పై దాడిచేసిన వారిని గుర్తించేందుకు బాధితులు దాడికి పాల్పడిన వారి గ్రామాలకువెళ్ళగా 'మాపై ఫిర్యాదుచేసి మమ్మలను గుర్తించేం దుకు మా గ్రామానికే వస్తారా' అంటూ వైసీపీ కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషిస్తూ గ్రామానికి వచ్చిన జనసైనికులపై కర్రలతో దాడి చేసి కొట్టారు. ఈఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని బాధితు లను చికిత్స నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జరి గిన రెండు ఘటనలపై ఇరు పార్టీలవారి ఫిర్యాదలను స్వీకరించి విచారణ చేపట్టి, చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేష్ తెలిపారు.



వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన జనసైనికులు

బాలుడికి మద్యం తాగించిన బెల్టుషాపు నిర్వాహకులు

నరసరావుపేటరూరల్, మార్చి 10: మండలంలోని అచ్చెమ్మపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు రెండేళ్ళ బాలుడికి, వారి ఇంటి ప్రక్కన బెల్టుషాపు నిర్వహకులు మద్యం తాపాడు. రెండు రోజులుగా బాలుడు మత్తులో ఉండటాన్ని గుర్తించి ఆస్పత్రికి తరలించామని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటనపై నరసరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి పక్కనే మద్యం బెల్టుషాపు గంజాయి విచ్చవిడిగా అమ్ముతున్నారని పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇంటిపక్కనే మద్యం విక్రయిస్తుండటంతో తమకు ఇబ్బంది ఉందన్నారు. తన రెండేళ్ళ కుమారుడికి మద్యం తాగించిన వారిపై చర్యలు చేపట్టాలని బాధి తులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నరసరావుపేటరూరల్ ఎస్ఐ రోశయ్యను వివరణకోరగా అచ్చెమ్మపాలెం గ్రామానికి చెందిన శ్రీని వాసరావుకు, అదే గ్రామానికి చెందిన కుంచాల రత్నకుమారికి ఆర్థిక లావాదేవీల విషయంలో కొంత కాలంగా వివాదం నడుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావు కుమారుడికి మద్యం తాగించారని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ పిర్యాదుపై గ్రామంలో విచారించగా చిన్నారికి మద్యం తాగించలేదని విచారణలో తేలిందన్నారు.

సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఔరంగబాద్ వరకు పొడిగింపు

● రేపల్లె - సికింద్రాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్ వికారబాద్ వరకు ..
● ఉత్తర్వులు జారీ చేసిన రైల్వే శాఖ

గుంటూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): నిత్యం ఉదయం గుంటూరు నుంచి బయలుదేరి నరసరావుపేట మార్గంలో ప్రయాణించి రాత్రికి సికింద్రాబాద్ చేరుకొనే ఎక్స్‌ప్రెస్‌ని ఔరంగబాద్ వరకు పొడిగిస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు వెలువరించింది. నెంబరు. 17253 గుంటూరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ జూన్ 30వ తేదీ నుంచి గుంటూరు - ఔరంగబాద్ ఎక్స్‌ప్రెస్‌గా మారుతుంది. ఈ రైలు ఆ తేదీ నుంచి ఉదయం 7.10కి బయలుదేరి రాత్రి 10 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకొంటుంది. అనంతరం 10.10కి బయలుదేరి బేగంపేట, సనత్‌నగర్, హఫీజ్‌పేట, లింగంపల్లి, బీదర్ మీదగా మరుసటి రోజు మధ్యాహ్నం 1.20కి ఔరంగబాద్ చేరుకొంటుంది. నెంబరు. 17254 ఔరంగబాద్ - గుంటూరు రైలు జూలై 1వ తేదీ నుంచి నిత్యం సాయంత్రం 4.15కి బయలుదేరి మరుసటి రోజు రాత్రి 9.30కి గుంటూరు చేరుకొంటుంది. దీని వలన నరసరావుపేట, వినుకొండ పరిసర ప్రాంతాల ప్రయాణీకులకు ఔరంగబాద్ రైల్ కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది. అక్కడికి సమీపంలోనే గృస్నేశ్వర్ జ్యోతిర్లింగం ఉండటంతో శివభక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది. అలానే షిర్డికి అక్కడి నుంచి చేరుకోవచ్చు. కాగా నెంబరు. 17626 రేపల్లె - సికింద్రాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్‌ని వికార బాద్ వరకు పొడిగించారు. ఈనెల 13వతేదీ నుంచే ఈ రైలు రాత్రి 10.40కి బయలు దేరి మరుసటి రోజు ఉదయం 7.15కి సికింద్రాబాద్‌కు చేరుకొని 7.30కి బయలుదేరి 9.40కి వికారబాద్ చేరుకొంటుంది. దీనివలన లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో నివసించే ఇక్కడి ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రస్తుతం కాకినాడపోర్టు- చెంగలపట్టు మధ్యన న్యూగుంటూరు మీదగా రాకపోకలు సాగిస్తున్న సర్కారు ఎక్స్‌ప్రెస్ వారంలో మూడు రోజుల పాటు పుదుచ్చేరి వరకు పొడిగించారు. నెంబరు. 17644 కాకినాడపోర్టు - పుదుచ్చేరిగా మారనున్న సర్కారు ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13వ తేదీ నుంచి ప్రతీ ఆది, బుధ, గురువారంలలో పుదుచ్చేరి వరకు ప్రయాణిస్తుంది. 15వ తేదీ నుంచి సోమ, మంగళ, శుక్ర, శనివారంలలో మాత్రం చెంగలపట్టు వరకే ప్రయాణిస్తుంది. నెంబరు 17643 చెంగలపట్టు - కాకినాడ పోర్టు రైలు ఈ నెల 16 నుంచి మంగళ, బుధ, శని, ఆదివారంలలో సాదారణంగా ప్రయాణిస్తుంది. 14వ తేదీ నుంచి ప్రతీ సోమ, గురు, శుక్రవారంలలో పుదుచ్చేరి నుంచి కాకినాడ పోర్టుకు బయలుదేరుతుంది. ఈ మార్పులను ప్రయాణీకులు గమనించాలని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ తెలిపారు.

మహిళ దారుణ హత్య

● నిందితుడితో వివాహేతర సంబంధం.. సహజీవనం
● మనస్పర్థల నేపథ్యంతో కత్తితో పొడిచి దారుణంగా హత్య..

గుంటూరు(కార్పొరేషన్), మార్చి 10: గుంటూరు నగరం, కాకాని రోడ్డులోని షాప్ ఎంప్లాయిస్ కాలనీలో ఆదివారం ఓ మహిళ దారుణహత్యకు గురైంది. పాత గుంటూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రి సమీపం లోని దేవరపల్లి గ్రామానికి చెందిన కొమవరపు మరియమ్మ అలియాస్ ఆశ (30) అనే మహిళకు వివాహం జరిగింది. ఆమెకు ముగ్గురు సంతానం ఉన్నారు. ఆరునెలల క్రితం ఆశ రాజమండ్రి నుంచి గుంటూరు వచ్చి నివాసం ఉంటుంది. ఈ క్రమంలో ఆశాకి రాపాక దుర్గారావు అనే వ్యక్తితో పరిచయ మైంది. ఆ పరిచయం వారి మధ్య వివాహేతర సంబంధానికి దారి తీసింది. దీంతో దుర్గారావుతో సహజీవనం చేస్తూ వస్తుంది. వారి మధ్య మనస్పర్థలు ఏర్పడటంతో ఇటీవల కొంత కాలం నుంచి ఘర్షణ పడుతూ వస్తున్నారు. శని వారం మధ్యాహ్నం ఆశ దుర్గారావుతో దురుసుగా వ్యవహరించడంతో అతను కోపోద్రిక్తుడయ్యాడు. దీంతో ఆదివారం తెల్లవారుజామున ఆశ ఉంటున్న షాప్ ఎంప్లాయిస్ కాలనీకి వెళ్లి ఆమెతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆశను దారుణంగా పొడిచి హత్యచేశాడు. సమా చారం అందుకున్న పాత గుంటూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆశ మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. హత్యకు పాల్పడింది ఆమెతో సహజీవనం చేస్తున్న దుర్గారావుగా గుర్తించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పాత గుంటూరు సీఐ రమేష్ బాబు తెలిపారు.



వైసీపీ శ్రేణులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రాష్ట్రాభివృద్ధి టీడీపీ, జనసేనలతోనే సాధ్యం

● రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 10: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే టీడీపీ, జనసే నలతోనే సాధ్యమని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆది వారం రేపల్లె పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రేపల్లె మండలం, నల్లూరు పాలెం గ్రామానికి చెందిన నిజాంపట్నం మండలం ప్రజ్ఞం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పలువురు టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అనగాని వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ.. అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన అంతిమ రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిదే విజయమ న్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్త టీడీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడ పాటి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి తాతా ఏడుకొం డలు, నల్లపాటి యల్లయ్య, సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కృష్ణ

మనస్మృతికి వ్యతిరేకంగా పోరాడుదాం

● అగ్రకులాధిపత్య, పితృస్వామ్య భావజాలాన్ని ఖండించండి
● సావిత్రీబాయిపూలే వర్ధంతి సభలో కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ

గుంటూరు, మార్చి10: అగ్రకులాధిపత్య, మనువాద, పితృస్వామ్య, భావజా లానికి వ్యతిరేకంగా పోరాడటమే సావిత్రిబాయి పూలేకిచ్చే ఘనమైన నివాళి అని కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్) రాష్ట్ర కార్యదర్శి కే. కృష్ణ అన్నారు. రాష్ట్ర కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో గుంటూరు, సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఆధునిక భారతదేశ తొలితరం మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. కావలి జయమ్మ అధ్యక్షతన 'మహిళలు - మనస్మృతి' అంశంపై నిర్వహించిన ఈ సమావేశంలో మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బీ. సాంబశివరావు మాట్లాడుతూ మనస్మృతి ద్వారా పీడిత కులాల ప్రజలను ముఖ్యంగా మహిళలను చదువుకు, సంపదకు, ఆస్తికి, ఆయుధా నికి, దూరంగా పెట్టిన బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా సావిత్రీ బాయి పూలే నిలిచారన్నారు. నిత్యం అన్యాయానికి అణిచివేతకు దోపిడీ, దౌర్జన్యాలకు గురవుతున్న అంటరాని మహిళలకు విద్య అవసరమని గుర్తించి విద్య నేర్పిన మహా మనిషి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. రెండవ అంశంగా దుడ్డు కుసుమకుమారి అధ్యక్షతన 'సామాజిక ఉద్యమాలు - శ్రామిక మహిళల పాత్ర' అంశంపై విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నేత సీఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల ప్రేరణతో శ్రామిక మహిళలు తమ హక్కుల కోసం ప్రాణాలకు తెగించి ముందుండి నాయకత్వం వహిస్తూ వీరోచితంగా పోరాడుతున్నారని కొనియాడారు. కార్య క్రమంలో కేఎన్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, కోశాధికారి కావలి బాలయ్య, కార్యవర్గ సభ్యులు, పీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాకళామండలి కళాకారులు సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు , రైతులు

ఆంధ్రుల ఆకాంక్ష 'అమరావతి'

● 1545 వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, మార్చి 10: రాష్ట్రంలో ఎక్కడా చూసిన అభివృద్ధి లేదు కాని పేద మధ్య తరగతి ప్రజలపై సీఎం జగన్‌రెడ్డి పన్నుల బాదుడు తప్పటం లేదని రాజధాని అమరావతికి 33 వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1545వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు ధర్నా శిబిరాల నుండి మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి హైకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకొని మూడు రాజధానుల అంశానికి స్వస్తి పలకాలన్నారు. అభివృద్ధి చేయాలని ఉంటే ప్రత్యేక హోదా తీసుకురావాలన్నారు. సొంత ప్రయోజనాల కోసం మూడు రాజధానులంటు న్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీఎం జగన్‌రెడ్డి రాష్ట్ర ఏకైక రాజ ధానిగా అమరావతిని ప్రకటించి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరా వతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాలలో ఆందోళనలు కొనసాగాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.33 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124,135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఆప్టా ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ

గుంటూరు(తూర్పు), మార్చి10: గోరంట్ల, హోసన్నా మందిరం రోడ్డులో ఉన్న తెలగ అభ్యుదయ సంఘం, రఘుపతి వెంకటరత్నం నాయుడు కాపు విద్యార్థి వసతిగృహంలో ఆదివారం అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్టా) ఆధ్వర్యంలో పేద ప్రతిభగల కాపు విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఆప్టా సభ్యులు సింగంశెట్టి శ్రీనాథ్ ముఖ్య అతిధిగా హాజరై 250 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున మొత్తం రూ 50 లక్షలను అందజేశారు. ప్రతి ఏడాది ఆప్టా ఆధ్వర్యంలో వందలాది పేద, ప్రతిభకల్గిన కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో గోన శివ, బెల్లంకొండ ప్రభాకర్, విజేత శ్రీహరి, స్పెక్ట్రం ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ పోతురాజు, ప్రణయ్, నారిశెట్టి కృష్ణారావు, నూడా శివరామ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఉపకార వేతనాల పంపిణీలో పాల్గొన్న ఆప్టా సభ్యులు, విద్యార్థులు

జగన్ ప్రభుత్వంలో బలహీనవర్గాలకు తీరని అన్యాయం

తాళ్ళ వెంకటేష్ యాదవ్

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని టీడీపీ నేత తాళ్ల వెంకటేశ్ యాదవ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు వెన్ను విరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75,760 కోట్ల బీసీ సబ్‌ప్లాన్ల నిధులను దారి మళ్ళించారని చెప్పారు. ఆదరణ లాంటి 30కి పైగా బీసీ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 14లక్షల ఎకరాలు అసైన్ భూములను కబ్జా చేశారని, అందులో అత్యధిక భాగం బీసీలవే అని ఆరోపించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 16 యూనివర్సిటీల్లో వీసీలను నియమిస్తే వారిలో ఒక్కరే బీసీలన్నారు. మిగిలిన వాటిలో సొంత సామాజికవర్గంతో నింపారని పేర్కొన్నారు. ఈ జగన్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో 90 సొంత వర్గమేనని, సలహాదారులు ఒక్క బీసీ కూడా లేడని వ్యాఖ్యానించారు. సమావేశంలో టీడీపీ నాయకులు సంపత్, షేక్ బాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటేశ్‌యాదవ్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, మార్చి 10: విద్యుత్‌లైన్‌ల నిర్వహణలో భాగంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ పీహెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మానస సరోవరం సబ్ స్టేషన్ పరిధిలోని వైష్ణవి, బెస్ట్‌ప్రైజ్, వాసవీనగర్, షాప్ ఎంప్లాయిస్ కాలనీ, రాహుల్‌గాంధీనగర్, రజకుల కాలనీ, ఎల్‌బీ నగర్, విజయవాడ ఈస్ట్ సైడ్ రోడ్డు, ఎన్‌టీఆర్ నగర్, సీతారామ్‌నగర్, మంగళదాస్‌నగర్ ఏరియాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

రెండు ఆటోల్లో 110 బస్తాల చౌక బియ్యం స్వాధీనం

గుంటూరు సిటీ, మార్చి 10: మంగళగిరి మండలం ఆత్మకూరు సమీపంలోని మిల్లు వద్ద రెండు ఆటోల్లో తరలిస్తున్న చౌక బియ్యాన్ని ఆదివారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీఎస్‌డీటీ దుర్గారావు ఆధ్వర్యంలో 110 బస్తాల చౌక బియ్యం స్వాధీనం చేసుకున్నారు. చౌకబియ్యం ఎవరు తరలించినా ఊరుకోబోమని డీఎస్‌వో కోమలి పద్మ చెప్పారు.



'మట్టిబండి' పుస్తకావిష్కరణ

గుంటూరు(తూర్పు), మార్చి 10: స్థానిక బృందావన్‌గార్డెన్స్ పద్మావతి కల్యాణవేదికపై ఎన్జీ రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రచించిన మట్టిబండి తృతీయ ముద్రణ పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సాహితీవేత్త నాటక రచయిత డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు అధ్యక్షత వహించారు. గుళ్ళపల్లి సుబ్బారావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో రచయితలు డాక్టర్ నాళ్లేశ్వరం శంకరం, అరసం జాతీయ కార్యదర్శి శివప్రసాద్, తదితరులు ప్రసంగించారు.

ప్రజా సమస్యలకు గొంతుకలా పనిచేస్తా

● ట్రేడ్ యూనియన్ నాయకులతో పెమ్మసాని

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలకు గొంతుకలా పార్లమెంట్ వేదికగా పనిచేస్తానని, ప్రశ్నిస్తానని తెలుగుదేశం నాయకుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారా జోషి అధ్యక్షతన ఆదివారం జరిగిన ట్రేడ్ యూనియన్ నాయకుల ఆత్మీయ సమావేశంలో డా.పెమ్మసాని ప్రసంగించారు. శ్రమశక్తికి నిర్వచనమైన కార్మికలోకాన్ని చులకనగా చూడకూడదని ఈ ప్రభుత్వానికి తెలిసి రావాలన్నారు. తాము 'ప్రజా శంఖారావం' ప్రచారంలో భాగంగా ప్రతీ గడపకూ వెళ్తున్నామని, 30గజాల ఇళ్ళల్లో ఆరుగురు జీవిస్తుండటం చూసి చలించిపోయామన్నారు. పేదరికం నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానన్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి శేషగిరిరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఆటోడ్రైవర్లను యజమానులుగా మార్చేందుకు కృషి చేయాలని పెమ్మసానిని కోరారు. నేరెళ్ల సురేశ్‌కుమార్ మాట్లాడుతూ పెమ్మసాని నామినేషన్ వేయకుండానే ఎన్నికల్లో గెలిచేశారని చెప్పారు. కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, మన్నవ మోహనకృష్ణ, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసరావు,జనసేన కార్మిక విభాగం నాయకుడు హరి పాల్గొన్నారు.


టీఎన్‌టీయూసీ సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని

పేద మహిళలకు అండగా నిలుస్తున్న 'చేతన ఫౌండేషన్'

● కేజేఎస్ఎస్ అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు ● ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

గుంటూరు(తూర్పు), మార్చి10: పేద మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడంలో చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కమ్మ జన సేవా సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వర రావు కొనియాడారు. ఆదివారం స్థానిక కుందులరోడ్డులోని బాలికల వసతిగృహంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు 70 విద్యుత్ కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిధులుగా భారత వ్యవసాయ పరిశోధన సంస్థ(ఐఏఆర్ఐ) ప్రిన్సిపాల్, విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ అంచా ప్రమీలదేవితో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రవాసాంధ్రుడు వెనిగళ్ల రవి కుమార్, రేణుక దంపతులు 2000 సంవత్సరంలో చేతన ఫౌండేషన్ ఏర్పాటుచేశారన్నారు. అంచా ప్రమీలాదేవి మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం ఉపాధి ఏర్పరుచుకోవాలని సూచించారు. చేతన ఫౌండేషన్ సభ్యులు సీతారామయ్య మాట్లాడుతూ బాజిబై ఫౌండేషన్ సహకారంతో మూడు నెలలు శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందజేసినట్టు వివరించారు. కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి చుక్కపల్లి రమేష్, కోశాధికారి గోరంట్ల పున్నయ్యచౌదరి, సంయుక్త కార్యదర్శి మద్రిపూడి సీతారామయ్య, పాలకవర్గసభ్యులు ఘంటా పున్నారావు, పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


కుట్టు మిషన్ల పంపిణీని ప్రారంభిస్తున్న సామినేని, డాక్టర్ అంచా ప్రమీలదేవి, పాలకవర్గ సభ్యులు

జగన్ ప్రజలపాలిట 'కంస మామ'

● పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(తూర్పు), మార్చి10: అన్ని రంగాలను నిర్వీర్యంచేసి రాష్ట్ర ప్రజల పాలిట జగన్ కంస మామలాగా మారాడని టీడీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూర్ల రామాంజనేయులుతో కలిసి ఆయన ఆదివారం 16వ డివిజన్ ఏటుకూరులో పర్యటించారు. కార్యక్రమానికి జిల్లా జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, నేరళ్ల సురేష్, కొర్రపాటి నాగేశ్వరావు, టీడీపీ నేతలు మాకినేని పెదరత్తయ్య, డేగల ప్రభాకర్, ఉగ్గిరాల సీతారామయ్య, ఇతర నాయకులతో కలసి ఆయన పాలొన్నారు.

రోశయ్య విగ్రహం ఏర్పాటుపై వైసీపీ రాజకీయం

గుంటూరు (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటుపై వైసీపీ రాజకీయం చేస్తోందని టీడీపీ నాయకుడు పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. నగరంలోని 35వ డివిజన్లో రోశయ్య విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడంపై ఆందోళన చేస్తున్న ఆర్యవైశ్య నేతలకు ఆదివారం ఆయన మద్దతు ప్రకటించారు. టీడీపీ ఆధ్వర్యంలో విగ్రహం ఏరాటు చేస్తున్నందునే కార్పొరేషన్ అధికారుల ద్వారా వైసీపీ ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.

అనంతరం టీడీపీ జిల్లా కార్యాలయంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారా జోషి అధ్యక్షతన ఆదివారం జరిగిన ట్రేడ్ యూనియన్ నేతల ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని పాల్గొని ప్రసంగించారు. కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

మైనార్టీలకు ఇచ్చిన హామీల్లో జగన్ విఫలం

ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీల అమలులో జగన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని టీడీపీ నాయకుడు పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా మైనార్టీ విభాగంతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గుంటూరు తూర్పు ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి పెమ్మసాని బృందావన్‌గార్డెన్స్‌లోని తన కార్యాలయం నుంచి ఏటుకూరు రోడ్డు వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ముదు బొమ్మల సెంటర్‌లో పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని సాగించారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● 52 ఏళ్ళ తరువాత కలిసిన స్నేహితులు

గుంటూరు, మార్చి 10: విద్యార్థి దశలో తరగతి గదిలో చదువులు, అప్పట్లో చేసిన అల్లరి, స్నేహాలను గుర్తుచేసుకుంటూ ఆత్మీయ పలకరింపులతో కొత్తపేటలోని జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో 1972-73కు చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందడిగా సాగింది. 52 ఏళ్ళ తరువాత 48 మంది పూర్వ విద్యార్థులు బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సంబరాలు జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులైన వీర్రాజు, రామారావు, మోహన్‌రావు, వినోద్, శివశంకర్‌ల నేతృత్వంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరుపుకున్నారు. గజిటెడ్ అధికారులుగా, ఉద్యోగులుగా పనిచేసి రిటైర్ అయిన వారంతా హైదరాబాద్, రాజమండ్రి, వైజాగ్‌ల నుంచి ఆత్మీయ సమావేశానికి విచ్చేశారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ ఆటపాటలతో సందడిగా గడిపారు.

సూపర్ సిక్స్‌తో ప్రతి కుటుంబానికి లబ్ధి : నిమ్మల శేషయ్య

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్‌తోనే ప్రతి కుటుంబానికి భవిష్యత్తు గ్యారంటీ దొరుకుతుందని పశ్చిమ నియోజకర్గ టీడీపీ నేత డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఎంపీ అభ్యర్థి పెమ్మసానితో పాటు పాల్గొన్నారు. సమావేశానికి డాక్టర్ నిమ్మల శేషయ్యఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ పాలనకు అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. టీడీపీ- జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. సైకో పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి ఉంటేనే అన్ని రంగాలు ముందుకు సాగుతాయన్నారు. సైకో జగన్‌ను గద్దె దించేందుకు నడుం బిగించి మనం పోరాడాలని ఆయన అన్నారు.. ఈ పోరాటంలో ఎలాంటి అవసరానికైనా ముందుంటానని హామీ ఇచ్చారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ : డేగల ప్రభాకర్

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. ఏటుకూరులో నిర్వహించిన 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రతిపాడు ఇంచార్జి రామాంజనేయులుతో కలిసి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిపక్ష రాజకీయ నాయకుల కార్యక్రమాలను అడ్డుకోవాలనే లక్ష్యంతో విద్యార్థులకు పరీక్షల సమయంలో కరెంటు తియ్యడం సిగ్గుమాలిన పని అని ఎద్దేవా చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో వైసీపీ చెలగాటమాడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వం గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై రేట్లను పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజలపై పెనుభారాన్ని మోపి ప్రజలను నిలువు దోపిడీ చేసిందని ఆరోపించారు.

నిరంకుశ పాలన అంతానికే ఉమ్మడి పోటీ: శ్రావణ్‌కుమార్

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేయనున్నాయని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబు పొత్తు నిర్ణయం తీసుకున్నాడన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిందన్నారు.

జగన్‌ది వాపే గానీ బలం కాదు: మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి జగన్‌ది వాపే గాని బలం కాదని తేలిపోయిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. పశ్చిమ నియోజకవర్గంలోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివారం మేదరమెట్లలో నిర్వహించిన వైసీపీ సిద్ధం సభ జగన్‌లోని భయాన్ని బయటపెట్టిందన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి జనాన్ని తరలించిన సభలో పచ్చి అబద్ధాలు చెప్పి తన మోసాల్ని టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

పలాయనం చిత్తగిస్తున్న సీఎం జగన్‌రెడ్డి: కనపర్తి

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): తాను ఓడిపోయినా ఎవరికీ భయపడనని సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడటం చూస్తుంటే ఎన్నికల షెడ్యూల్‌కు ముందే యుద్ధరంగం నుంచి పారిపోయినట్లుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుతో వైసీపీ చిత్తయిపోయిందన్నారు. టీడీపీతో పొత్తు పెట్టుకున్నందుకు పవన్ కల్యాణ్‌ను పదే పదే విమర్శిస్తున్న జగన్‌కు బీజేపీ నేతలను విమర్శించే దమ్ము, ధైర్యం ఎందుకు లేవని ప్రశ్నించారు. సభకు బస్సులు పెట్టించినా జనం లేక ఖాళీ బస్సులతో వెళ్ళారన్నారు. సాక్షి పత్రిక, ఛానల్ ఎవరిదో అంబటి సమాధానం చెప్పాలని అన్నారు.

నేడు వార్షిక బడ్జెట్‌పై కౌన్సిల్ సమావేశం

గుంటూరు(కార్పొరేషన్), మార్చి 10: గుంటూరు నగరపాలక సంస్థ 2024 -25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్‌పై కౌన్సిల్ సమావేశాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు కార్పొరేషన్ సెక్రటరీ శ్రీనివాసరావు తెలిపారు. నగర మేయర్ కే శివ నాగ మనోహర్ నాయుడు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్లో సమావేశం జరుగుతుందన్నారు.

సమష్టిగా ఉంటేనే బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం

● ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్‌కుమార్

గుంటూరు, మార్చి 10: ఉద్యోగుల సమష్టి నాయకత్వంతోనే సమస్యలు పరిష్కారం సాధ్యమవుతుందని ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. నగరంపాలెంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ నుంచి ఉద్యోగులు ఆదివారం ఉదయం ఊరేగింపుగా బయల్దేరి మెడికల్ కళాశాల రోడ్డులోని ఎన్‌జీవో కళ్యాణ మండపానికి వెళ్ళారు. అక్కడ జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ బ్యాంకింగ్ రంగంలో వస్తోన్న మార్పులు, సవాళ్ళ గురించి, వేతన వృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో డీజీఎస్ విశ్వనాథ్, వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీకి జిల్లా నుంచి ఇద్దరు

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శులుగా బాపట్ల జిల్లా పర్చూరుకు చెందిన ఏ. వేణుగోపాలరావు, పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన ఏ. జయరామ్‌లు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

కార్పొరేట్ రాజకీయాలతో ప్రజాస్వామ్య విలువల పతనం

● ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు(తూర్పు), మార్చి10: స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ విలువలు ఆధారంగా రాజకీయాలు నడిచేవని, కానీ 1990 తర్వాత బడా వ్యాపారస్తుల ప్రవేశంతో రాజకీయాలలో ప్రజాస్వామ్య విలువల పతనం మొదలైందని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో 'కార్పొరేట్ రాజకీయాలు - రాజకీయ విలువలు' అనే అంశంపై మధ్య తరగతి ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వీవీకే సురేషు అధ్యక్షతన స్టడీ సర్కిల్ జరిగింది. ముఖ్య వక్తగా లక్ష్మణరావు ప్రసంగిస్తూ 'చట్టసభల గౌరవ ప్రతిష్ఠలు క్రమంగా దిగజారుతున్నాయని, సవివర చర్చలు జరపకుండానే ఏకపక్షంగా చట్టాలు చేస్తున్నారన్నారు.

నమాజ్ చేస్తున్న వారిపై దాడి హేయం

గుంటూరు(తూర్పు), మార్చి10: ఢిల్లీలో నమాజ్ చదువుతున్న ముస్లింలపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని పోలీసులు బూటు కాళ్లతో తన్ని దుర్మార్గంగా వ్యవహరించిన తీరు హేయమని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ చిష్టీ, సీఐటీయూ రాష్ట్ర నాయకులు దయారమాదేవి మండిపడ్డారు. ఆదివారం స్థానిక బీఆర్ స్టేడియం ఎదుట ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

మన టీడీపీ యాప్‌తో జగన్ అరాచకాలను అరికట్టాలి: నసీర్

గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): మన టీడీపీ యాప్‌తో జగన్‌రెడ్డి అరాచకాలను అరికట్టాలని, టీడీపీ గెలుపులో ముందుండాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. పార్టీ తూర్పు కార్యాలయంలో టీడీపీ సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్ ఫామ్, మన టీడీపీ యాప్ ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చిన పలువురు కార్యకర్తలకు ఆయన మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు గాలి సతీష్ బాబు, దయారత్నం, రాకేష్, బలరాం, మీరవాలి బాలాజీ, కొత్తూరు వెంకట్, శ్రీను నాయక్, రాజేష్ చౌదరి, కొండలు, అన్వర్, ఉస్మాన్, శంకర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయెన్స్

కరెంట్ అఫైర్స్ /జనరల్ ఎస్సే

చిరుతపులి, పులి అంటే ఎవరికైనా భయమే! ఒక్కోసారి ఇటువంటి క్రూరమృగాలు అడవులకు సమీపంలో ఉండే గ్రామాలపై దాడి చేసి జంతువులకు, మనుషులకు హాని కలిగిస్తుంటాయి. అలాంటి క్రూరమృగాలను ప్రత్యేకంగా సంరక్షించడం ఎందుకు? అనే సందేహం చాలామందికి కలగవచ్చు. నిజానికి పులి, చిరుత పులి వంటి ఆహార గొలుసులోని పై స్థాయి జంతువులు- జీవ వైవిధ్యాన్ని, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడడంలో కీలకంగా వ్యవహరిస్తాయి. ఉదాహరణకు పులి, చిరుతపులి వంటి జీవులు అంతరించిపోతే గడ్డిమేసే జంతు జనాభా విపరీతంగా పెరిగి అటవీ భూముల్లో గడ్డి, చిన్నపాటి మొక్కలు కనుమరుగౌతాయి. దానితో పర్యావరణం, జీవావరణం దెబ్బతిని వర్షాభావ పరిస్థితులు తలెత్తడం, నేలలో తేమ తగ్గడం వంటి విపరిణామాలకు దారితీస్తుంది. అందుకే ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాలంటే అంతరించిపోతున్న పులి జాతుల జనాభాను పరిరక్షించాల్సి ఉంది.

- ఇందుకోసం 1973లోనే పులుల సంరక్షణకు భారత ప్రభుత్వం 'ప్రాజెక్ట్ టైగర్'ను చేపట్టింది. పులుల ఆవాసాల సంరక్షణకు వాటి వేట నిరోధానికి స్థానిక గిరిజన జాతుల ప్రజలను, అటవీ పరిసర గ్రామాల ప్రజలను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వాములను చేస్తూ పులుల సంరక్షణ ఆవశ్యకతపై వారిలో అవగాహన పెంచుతోంది.
- 2006-19 మధ్యకాలంలో ప్రభుత్వం పులుల సంఖ్యను పెంచడంపై ప్రత్యేక శ్రద్ధ వహించింది. టైగర్ ఇనీషియేటివ్ కార్యక్రమం ద్వారా పులుల సంఖ్యను రెండింతలు చేసింది. 2010లో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో నిర్వహించిన టైగర్ సమ్మిట్‌లో భారత ప్రధాని మోదీ 2022 నాటికి ప్రపంచంలోని అడవుల్లో గల పులుల జనాభాను రెండింతలు చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. 2022లో భారత దేశం ఆతిథ్యం ఇచ్చిన పులుల సంరక్షణపై ఆసియా దేశాల మంత్రుల రెండో సమావేశం(సెకండ్ ఏషియా మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ఆన్ టైగర్ కన్జర్వేషన్)'లో బిగ్ క్యాట్స్‌గా పిలిచే పులి, చిరుతపులి వంటి పులి జాతి జంతువుల సంరక్షణకు ఒక అంతర్జాతీయ కూటమిని ఏర్పాటు చేయాలని టైగర్ రేంజ్ కంట్రీస్(పులుల జనాభా గల దేశాలు) ఒక సూత్రప్రాయ అంగీకారానికి వచ్చాయి. 2023 ఏప్రిల్‌లో మైసూర్‌లో జరిగిన ప్రాజెక్ట్ టైగర్ 50 వసంతాల కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోదీ 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ ఎలయెన్స్' ఏర్పాటును ప్రకటించారు.
- 2023 మార్చి 1న భారత రాజధాని న్యూఢిల్లీ హెడ్ క్వార్టర్‌గా ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ ఎలయెన్స్(ఐబీసీఏ) ఏర్పాటుకు ఆమోదం లభించగా 2024 ఫిబ్రవరి 29న అధికారికంగా క్యాబినెట్ ప్రకటన వెలువడింది.

ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయెన్స్ అంటే?

- ఆహారపు గొలుసులో పై భాగంలో ఉండే ప్రిడేటర్స్ జాతులకు (బిగ్ క్యాట్‌గా పిలిచేవి) చెందిన ఏడు రకాల జీవులు- సింహం, పులి, చిరుతపులి, స్నోలెపర్డ్, లెపర్డ్, జాగ్వార్, ప్యూమా జాతి వన్యమృగాల సంరక్షణ, పరిరక్షణ కోసం పరస్పర సహకారం అందించుకొనేందుకు ఏర్పాటైన కూటమి 'ఇంటర్నషనల్ బిగ్ క్యాట్ ఎలయెన్స్'.
- ఈ కూటమిలో 97 బిగ్ క్యాట్ రేంజ్ కంట్రీస్(ఈ ఏడు జాతుల వన్యమృగాలు గల దేశాలు)తోపాటు అనేక ఏజెన్సీలు, ఔత్సాహిక దేశాలు కూడా భాగస్వాములుగా ఉంటాయి. అంటే ఇది 'మల్టీ కంట్రీ-మల్టీ ఏజెన్సీ కొయిలేషన్'గా చెప్పవచ్చు. భారతదేశంలో ఈ ఏడు బిగ్ క్యాట్ జాతుల్లో రెండు జాతులు (ప్యూమా, జాగ్వార్) మినహా మిగిలినవన్నీ మనుగడ సాగిస్తున్నాయి. భారత్‌తోపాటు ఈ కూటమిలో నేపాల్, బంగ్లాదేశ్, చైనా, భూటాన్ వంటి ఇతర ఆసియా దేశాలతోపాటు కొన్ని మధ్య ప్రాచ్యదేశాలు; ఉత్తర, దక్షిణ అమెరికా ఖండ దేశాలు; కాంబోడియా, మలేషియా, వియత్నాం, థాయ్‌లాండ్, లావో వంటి ఆగ్నేయాసియా దేశాలు; మరినామ్, ఇథియోపియా, కెన్యా, నైజీరియా, అర్మేనియా, టాంజానియా వంటి ఆఫ్రికా ఖండ దేశాలు భాగస్వాములుగా ఉండనున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయూసీఎన్), స్నోలెపర్డ్ ట్రస్ట్, అముర్ టైగర్ సెంటర్ ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి తెలిపాయి.

ఐబీసీఏ లక్ష్యాలు

- అనుసంధాన వేదికగా ఐబీసీఏ సభ్యదేశాల మధ్య సమాచార, విజ్ఞాన మార్పిడికి సాంకేతిక సహకారానికి తోడ్పాటునందించడం
- సరిహద్దు అడవుల్లో ఇరుగు పొరుగు దేశాలు ఉమ్మడిగా చర్యలు చేపట్టేందుకు, పర్యవేక్షణ ఒప్పందాలకు సహకరించడం
- శాస్త్రీయంగా దత్తాంశాల సేకరణకు కావాల్సిన టెక్నాలజీని సాంకేతిక పరికరాలను సభ్య దేశాల మధ్య బదిలీ చేయడం
- భద్రతా దళాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా వన్య ప్రాణుల అక్రమ రవాణాను ప్రపంచవ్యాప్తంగా అరికట్టడం
- వివిధ దేశాలు, వివిధ ఏజెన్సీలు, వివిధ స్థానిక కమ్యూనిటీలు, అనుభవజ్ఞుల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా వారి అనుభవాలు; సాంప్రదాయక, వైవిధ్య వ్యూహాలను పరస్పర పంపిణీకి వీలు కల్పించి అంతరించే దశకు చేరుకుంటున్న బిగ్ క్యాట్ జాతులను పరిరక్షించడం.
- పర్యావరణాన్ని, జీవ వైవిధ్యాన్ని రక్షించి సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడం

దిక్సూచి DIKSUCHI



నిధుల సమీకరణ: వ్యవస్థాపక దాతగా భారత దేశం రూ.150 కోట్లను వన్ టైం బడ్జెటరీ సపోర్ట్‌గా వెచ్చించనుంది. రాబోయే అయిదేళ్ల కాలంలో (2028 వరకు) ఢిల్లీలో ఐబీసీఏ సెక్రటేరియెట్‌ను ఏర్పాటు చేయడం, ప్రాజెక్ట్ కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. ఇతర సభ్యదేశాలు కూడా కాలానుగుణంగా నిధులపరంగా, సాంకేతిక సహాయాల పరంగా సహకరించనున్నాయి.

ఐబీసీఏను భారత్‌లో ఏర్పాటు చేయడానికి కారణాలు: ప్రపంచవ్యాప్తంగా ఉన్న అడవుల్లో గల పులుల జనాభాలో 50 శాతం వరకు భారతదేశ అడవుల్లోనే ఉన్నాయి. 2006-19 మధ్య కాలంలో పులుల సంఖ్యను రెండింతలు చేసిన ఘనత, అనుభవం భారత్‌కు ఉన్నాయి. ప్రాజెక్ట్ టైగర్‌లో భాగంగా గత 50 ఏళ్లుగా ప్రజల భాగస్వామ్యంతో పులుల వేటను అరికట్టడంలోనూ; గిరిజనుల భద్రత, జీవనోపాధికి భంగం కలుగకుండా అటవీ ఉత్పత్తులను సేకరించడంలోనూ; పులుల ఆవాసాలకు భంగం కలగకుండా మనుషులు మసలుకునే వ్యూహాలను అమలుపరచడంలోనూ; అటవీ సరిహద్దు ప్రాంత ప్రజలను పులుల సంరక్షణ పరంగా జాగృతం చేయడంలోనూ; పులుల వేటను నిరోధించి వాటి శరీర భాగాల వ్యాపారాలను అడ్డుకోవడంలోనూ భారత్‌కు విస్తృతమైన అనుభవం ఉంది.

ఐబీసీఏ నిర్మాణం

- ఐబీసీఏకు భారతదేశం ప్రధాన కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ ఒక సెక్రటేరియెట్ కూడా ఏర్పాటవుతుంది.
- ఐబీసీఏలో అసెంబ్లీ మెంబర్స్, స్టాండింగ్ కమిటీ ఏర్పాటును ప్రతిపాదించారు.
- భారత పర్యావరణ మంత్రిత్వ శాఖ ఐబీసీఏ సెక్రటేరియెట్‌కు ఒక తాత్కాలిక డైరెక్టర్ జనరల్‌ను నియమిస్తుంది
- కూటమి సభ్యదేశాలు సమావేశమై రోజువారీ విధి నిర్వహణ కోసం ఒక అధికారిక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసే వరకూ తాత్కాలిక డైరెక్టర్ జనరల్ ఈ బాధ్యతలు నిర్వహిస్తారు.



ఎం.బాలలత,
సివిల్స్ మెంటార్

కుషాణుల రాజకీయ, సాంస్కృతిక చరిత్ర

ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ హిస్టరీ

భారతదేశ చరిత్రలో కుషాణుల ప్రాముఖ్యం చాలా ఉంది. శక సంవత్సరాన్ని క్రీ.శ.78 మార్చి 22న కనిష్కుడు ప్రారంభించాడు. దీనినే శక క్యాలెండర్‌గా భావిస్తారు. కుషాణుల వంశంలో కనిష్కుడు గొప్పవాడు. ఇతనికి దేవపుత్ర, సీజర్, రెండో అశోకుడు అనే బిరుదులు ఉన్నాయి.

కుషాణుల చరిత్రకు ఆధారాలు: తొలి, మలి 'హన్‌వంశ' చరిత్రలు, బాక్ట్రియాలోని రాయబారి 'చాంగ్‌కెన్' రచనలు, హిందూ పురాణాలు, కల్హణుడు రాసిన 'రాజతరంగిణి'(కశ్మీర్‌ను పాలించిన రాజుల చరిత్ర), అశ్వఘోషుడు రాసిన 'మాధ్యమిక సూత్రం' మొదలైన గ్రంథాలు.

కుషాణుల రాజకీయ చరిత్ర: వీరు చైనాలోని 'యూచీ' తెగకు చెందిన వారు. వీరి స్వస్థలం చైనాలోని 'హుయాంగ్‌హూ' నదీ తీర ప్రాంతం. కుషాణులు చైనాలో 'హియాంక్' తెగ చేతిలో ఓడిపోయి భారత్‌కు వలస వచ్చారు. ఇక్కడి శకరాజులను ఓడించి స్థిరపడ్డారు. వీరు ఆక్రమించిన రాజ్యాన్ని ఐదు భాగాలుగా విభజించారు.

కుజుల కాడ్ఫిసెస్: ఇతడు రాజ్య స్థాపకుడు. ఇతడు నాలుగు యూచీ తెగలను ఓడించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. శకులను ఓడించి, వారు నివసించిన ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేశాడు. వివాహ సంబంధాల ద్వారా రాజ్యాన్ని విస్తరించాడు. కుషాణులు, శకులు కలిసిపోయారు.

కుజుల కాడ్‌ఫైజ్: క్రీ.శ.15లో రాజ్యానికి వచ్చాడు. ఇతని తర్వాత విమాకాడ్ఫైజ్ పాలనలోకి వచ్చాడు. ఇతను క్రీ.శ.65 నుంచి 75 వరకు పాలించాడు. ఇతని విగ్రహంపై 'కుషాణ పుత్రషాహి విసుతకమ' అని ఉంది. విమాకాడ్‌ఫైజ్ తండ్రి కాలంలోనే గాంధార ప్రాంతంతోపాటు, పంజాబ్, మధుర, వారణాసి వరకు జయించాడు. చివరకు చైనా వాళ్ల చేతిలో ఓడిపోయాడు. రోమన్ చక్రవర్తి ఆస్థానానికి విమాకాడ్‌ఫైజ్ రాయబారిని పంపాడు. వర్తక వాణిజ్యాలు, వర్తక సంబంధాలు ఏర్పరచుకున్నాడు. ఇతని కాలంలోనే వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, వజ్రాలు రోమ్‌కు ఎగుమతి అయ్యేవి. దీనికి బదులుగా భారత్‌కు రోమ్ నుంచి 'బంగారు నాణేలు' దిగుమతి అయ్యాయి అని ప్లీని 'ద ఎల్డర్' అనే పుస్తకంలో పేర్కొన్నాడు. విమాకాడ్‌ఫైజ్ శైవమతాన్ని స్వీకరించినట్లు అతని నాణేలపై కన్పించే త్రిశూల ధారి, శివమూర్తి, నంది వాహనం బట్టి తెలుస్తోంది. ఇతనికి రాజాధిరాజా, మహారాజా అనే బిరుదులు ఉండేవి. ఇతని రాజధాని పురుషపురం లేదా పెషావర్. రెండో రాజధాని మధుర.

కనిష్కుడు : ఈ వంశంలో గొప్పవాడు. క్రీ.శ.78లో పాలనలోకి వచ్చాడు. ఈ సందర్భంగానే ఇండియన్ క్యాలెండర్ క్రీ.శ.78 మార్చి 22న ప్రారంభమైంది. కనిష్కుడు గొప్ప యోధుడు. ఇతడు కశ్మీర్‌ను జయించి తన రాజ్యంలో విలీనం చేశాడని కల్హణుడు తన 'రాజతరంగిణి'లో, ఆల్ బెరూని 'కితాబ్-ఇ-హింద్'లో పేర్కొన్నారు. ఇక్కడి నుంచే కనిష్కుడు అశ్వఘోషుడిని తన ఆస్థానానికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఉజ్జయినిలో ఉన్న పశ్చిమ క్షాత్రపులను ఓడించి 'మాళ్వా' ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

నాలుగో బౌద్ధమత సమావేశం: ఈ సమావేశాన్ని కశ్మీర్‌లోని కుందలవనంలో నిర్వహించాడు. వసుమిత్రుడిని అధ్యక్షుడిగా, అశ్వఘోషుడిని ఉపాధ్యక్షుడిగా నియమించాడు. వసుమిత్రుడు 'మహా విభాష్యం' రచించాడు. అశ్వఘోషుడు 'సౌందర్యనందం', 'సారీపుత్ర ప్రకరణం', 'వజ్ర సూచీ' మొదలైన గ్రంథాలు రచించాడు. కనిష్కుని ఆస్థానంలో చరకుడు అనే గొప్ప వైద్యుడు ఉండేవాడు. ఇతను 'చరక సంహిత' అనే వైద్య గ్రంథం రాశాడు. కనిష్కుని కాలంలో బౌద్ధమతం హీనయానం, మహాయానం అని రెండు వర్గాలుగా చీలిపోయింది. చివరి రాజు వాసుదేవుడు.

ప్రాధాన్యం

వీరి కాలంలో సంస్కృతం, సాహిత్యం అభివృద్ధి చెందడం ప్రారంభమైంది. నాలుగో బౌద్ధమత సమావేశం సంస్కృతంలో జరిగింది. అశ్వఘోషుడిని తొలి సంస్కృత నాటక కర్తగా పరిగణిస్తారు. వీరి కాలంలో మూడు విభిన్న శిల్పకళ పాఠశాలలు అభివృద్ధి చెందాయి. అవి...

శిల్పకళ

గాంధార శిల్పకళ: దీనిని కనిష్కుడు ప్రారంభించాడు. గాంధార ప్రాంతం విదేశీయుల ప్రభావానికి లోనైంది. ఈ శిల్పాల్లో బుద్ధుని ముఖంలో సాత్విక స్వభావంతో కాకుండా, పౌరుషత్వం కనిపిస్తుంది. కండలు తిరిగిన శరీరం, రింగులు తిరిగిన జుట్టుతో బుద్ధుని విగ్రహాలు...ఆత్మలేని శరీరాల్లా ఉన్నాయి. అందువల్ల భారతీయ శైలిపై గాంధార శిల్పం ప్రభావం చూపలేదు.

క్రీ.శ. 5వ శతాబ్దంలో హూణుల దండయాత్రలో గాంధార శిల్పాలు కొంత వరకు ధ్వంసం అయ్యాయి. గ్రీకు-రోమన్ శిల్పకళ ప్రేరణతో ఇండో-గ్రీకు లక్షణాలతో ఏర్పడిందే గాంధార శిల్పకళ. బూడిదరంగు రాతితో చెక్కేవారు. దక్షిణాసియాలోని 'హెలెనిస్టిక్' కళతో దీనిని రూపొందించారు. తొలి విగ్రహం బిటర్‌గాం వద్ద లభించింది. ఎక్కువ విగ్రహాలు కాందహార్ లేదా గాంధార్‌లో లభ్యమయ్యాయి. బమియాన్‌లో ఉన్న అతిపెద్ద విగ్రహాన్ని గొప్ప ఉదాహరణగా చెప్పవచ్చు.

మధుర శిల్పకళ: ఈ శిల్పకళ కూడా క్రీ.శ.100 ప్రాం తంలో కనిష్కుని కాలంలోనే పుట్టింది. మధుర శిల్పకళలో మత, మతేతర శిల్పాలు ఉన్నాయి. మధుర శిల్పకళలో బౌద్ధ, జైన, హిందూ మతాల శిల్పాలు, నాగ, నాగిని శిల్పాలు గాక, సాలభంజిక శిల్పాలు ఉన్నాయి. ఈ శిల్పాలను సిక్రీలోని తెల్లచుక్కలు గల ఎర్ర ఇసుకరాతిలో తయారు చేశారు. వీటిలో స్త్రీల శిల్పాలు ఎక్కువగా ఉన్నాయి. భారతీయ రీతిలో మొదటి సారిగా బుద్ధుని శిల్పాన్ని మధుర శిల్పి సృష్టించాడు.

బోధిసత్వుని విగ్రహం: తల వెనుక ప్రభావ మండలంతో, తల చుట్టూ ముడుల టోపీ, కుడి చేయి అభయ ముద్రలో, ఎడమ చేయిలో కమండలం ఉంది. సుల్తాన్ గంజ్‌లో రాగితో చేసిన బుద్ధుని శిల్పం బర్మింగ్‌హామ్‌లో ఉంది. ఇది గుప్తుల కాలంలో మధుర శిల్పకళ నుంచి ప్రేరణ పొందినట్లు తెలుస్తోంది.

- వాయువ్య భారతదేశంలోని గాంధార శిల్పకళ
- ఆంధ్రలో అమరావతి శిల్పకళ
- గంగా ప్రాంతంలో మధుర శిల్పకళ

సిల్క్‌రూట్: వీరి కాలంలోనే భారతదేశం, చైనా మధ్య వర్తక వాణిజ్యాలు అభివృద్ధి చెందాయి. భారత్, రోమన్ దేశాల మధ్య వాణిజ్యం అభివృద్ధి చెందింది. చైనాలో బౌద్ధమతం వ్యాప్తికి దారి తీసిన సిల్క్‌రూట్‌లోని పెద్ద భాగాలను కుషాణులు నియంత్రించారు. ఈ సమయంలోనే బౌద్ధమతం కొరియా, జపాన్‌లో వ్యాపించడం ప్రారంభమైంది.

నిర్మాణాలు: కుషాణుల ఆధ్వర్యంలో నూతన నగరాలు నిర్మించారు. పురుషపురం, కశ్మీర్ మొదలైనవి. చైత్యాలు, అందమైన శిల్పాలను నిర్మించారు.

- మొదట కుషాణులను విదేశీయులుగా భావించినప్పటికీ... వారి పద్ధతులు, పాలన సంస్కరణలు పూర్తిగా భారతీయీకరించబడ్డాయి.
- భారతీయ చరిత్రలో కుషాణుల కాలం గుప్తుల స్వర్ణయుగానికి నాంది అని చెప్పవచ్చు.

సామ్రాజ్య పతనం: కనిష్కుని తర్వాత అతని కుమారుడు వశిష్కుడు రాజ్యానికి వచ్చాడు. వశిష్క తరవాత హువిష్క, రెండో కనిష్క వరుసగా పాలించారు. రెండో కనిష్కుని తరవాత చివరి రాజు వాసుదేవుడు. ఇతని తర్వాత క్రీ.శ. 176లో కుషాణుల రాజ్యం అంతరించింది.



డాక్టర్ ఐ. నీలా,
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల, సూర్యాపేట.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



పార్టీలోకి చేరిన కార్యకర్తలతో బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), మార్చి 10: టీడీపీ, జనసేన ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల దెబ్బకి ఎన్నికల ముందే వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు అన్నారు. గుంటూరు రూరల్ మండలం, లాలుపురం పంచాయతీ పరిధిలోని లింగాయపాలెం నుంచి టీడీపీ అధ్యక్షుడు ఇమ్మడి మల్లికార్జునరావు, అల్లం సాంబశివరావు ఆధ్వర్యంలో దాదాపు 250 మంది కార్యకర్తలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యానగర్‌లో ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యాలయంలో రామాంజనేయులు పార్టీలోకి చేరిన కార్యకర్తలను టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, రూరల్ మండల జనసేన అధ్యక్షుడు గంధం సురేష్ పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

తాడేపల్లి టౌన్, మార్చి 10: రెండు రోజుల పాటు తాడేపల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఆదివారం రెండో రోజు కూడా కొనసాగింది. రూ.5వేల విలువ చేసే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మొదటి రోజు శనివారం లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. తొలిరోజు 256 మందికి ఆదివారం రెండవ రోజు 233 మందికి క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది నేతృత్వంలో నిర్వహించారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

- టిడ్కోలో ఖాళీ బిందెలతో నిరసన
- నాలుగు రోజులుగా తాగునీటికి కటకట

మంగళగిరి సిటీ, మార్చి 10: వేసవి ఆరంభంలోనే మంగళగిరిలో తాగునీటి ఎద్దడి ఆరంభమైంది. మంగళగిరి టిడ్కో సముదాయానికి నాలుగు రోజుల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో స్థానిక మహిళలు ఆదివారం రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. టిడ్కో వాసులను తాగునీటి సమస్య తరచు వేధిస్తోంది. నిర్మాణం పూర్తిచేసుకున్న రక్షిత తాగునీటి పథకం అందుబాటులోకి రాకపోవడంతో సమస్య మరింత జటిలమైంది. తాగునీటి సరఫరాలో ఒక్కసారి సమస్య వచ్చిందంటే రోజుల తరబడి ఇబ్బంది తలెత్తుతుంది. కనీస అవసరాలకు కూడా నీళ్ల దొరక్క పోవడంతో ఉదయాన్నే ఉద్యోగాలకు, పనులకు వెళ్లాలన్నా నానా ఇబ్బందులు పడుతున్నారు. నీళ్ల లేక పిల్లలను స్కూళ్లకు సైతం పంపించలేకపోతున్నామని మహిళలు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గోడు పట్టించుకోకపోవడంతో ఆదివారం ఉదయం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. పేదలు నివాసం ఉండే తమ కాలనీపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కనీసం తమ కాలనీ వైపు కన్నెత్తి చూడడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేం ఖర్మ టిడ్కో గృహాలకు అంటూ నినాదాలు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టిడ్కో సముదాయానికి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



టిడ్కోలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

వైభవంగా మల్లేశ్వరుడి దివ్యరథోత్సవం



మల్లేశ్వరస్వామి దివ్యరథాన్ని లాగుతున్న భక్తులు

మంగళగిరి సిటీ, మార్చి 10: మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం మంగళగిరిలో గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవం అత్యంత వైభవంగా సాగింది. మంగళగిరి మెట్ల మార్గంలోని శివాలయంలో శుక్రవారం అర్ధరాత్రి స్వామివార్ల కల్యాణం ఘనంగా జరిపించారు. సంప్రదాయాన్ని అనుసరించి ఆదివారం కల్యాణమూర్తులైన మల్లేశ్వరస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రారంభమైన ఈ రథోత్సవం మెయిన్ బజారు మీదుగా మిద్దె సెంటరు వరకు కొనసాగి తిరిగి అదే మార్గంలో రథశాలను చేరుకుంది. రథోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఉత్సవ గ్రౌండుతోపాటు మెయిన్ బజారు, అనుబంధ వీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. పురవీధుల శివ నామస్మరణతో మార్మోగాయి.

దొంగ హామీలను స్వర్ణకారులు నమ్మరు

- స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్

మంగళగిరి సిటీ, మార్చి 10: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్వర్ణకారుల కు ఇచ్చిన దొంగ హామీలను వృత్తిదారులు నమ్మే పరిస్థితిలో లేరని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం స్వర్ణకారులకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ మంగళగిరి షరాబ్ బజారులో సోమవారం నుంచి రిలే దీక్ష చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఇటీవల మంగళగిరిలో పర్యటించిన విజయసాయిరెడ్డి స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని, రెండు రోజుల్లో జీవో కూడా ఇస్తున్నామని చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేశారన్నారు. సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విజయనగరం జిల్లాలో స్వర్ణకారులకే మంగళసూత్రాలు తయారు చేసుకునే హక్కు ఉంటుందని, స్వర్ణకారులను పోలీసు వేధింపుల నుంచి విముక్తి కల్పించేందుకు 272జీవోలు మార్పులు చేస్తామని, స్వర్ణకారులకు 50సంవత్సరాలకే పింఛన్ సదుపాయం కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. ఈ హామీల్లో ఏ ఒక్కదానినీ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ దీక్షకు దిగుతున్నట్లు స్పష్టం చేశారు.

చలపతి ఫార్మసీలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

తాడికొండ, మార్చి 10: లాం చలపతి ఫార్మసీ కళాశాలలో రాష్ట్ర స్థాయి ఓపెన్ చెస్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆనంద్ చెస్ వింగ్స్ అకాడమి సౌజన్యంతో చలపతి ఫార్మసీ కళాశాల, ఏపీ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమ ల మౌళిక కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీ.ధర్మచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం మేధో సంపద క్రీడాని, చెస్ క్రీడను సాధన చేయిడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ జిల్లాల నుంచి 260మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు ఆనంద్, చెస్ అకాడమి డైరెక్టర్ ఎం గోపీనాథ్, చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, ఫిజికల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

యాదవులు ఐక్యంగా మనుగడ సాగించాలి

- లాకా వెంగళరావు యాదవ్

తాడేపల్లి, మార్చి 10: యాదవులు రాష్ట్ర వ్యాప్తంగా ఉండి మనుగడ సాగించాలని యాదవ కార్పొరేషన్‌కు రూ.2వేల కోట్లు కేటాయించాలని అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ అన్నారు. ఆదివారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని ఓ హోటల్‌లో అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వెంగళరావు మాట్లాడుతూ అమరావతిలో యాదవుల వసతి కోసం 20ఎకరాల భూమిని కేటాయించి ప్రభుత్వం భవనాన్ని నిర్మించాలన్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 25అసెంబ్లీ, 5పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఏ పార్టీ అయితే ప్రాధాన్యం ఇస్తుందో ఆ పార్టీకి అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ స్వామి యాదవ్, టీడీపీ పాలక మండలి సభ్యులు ఎం నాగసత్య, అన్నా రామచంద్రయాదవ్, దానబోయిన సుందరరావుయాదవ్, 20జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన బిఎస్ఆర్ యాదవ్‌ను అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా తిరుపతి జిల్లాకు చెందిన చిట్టిబోయిన శంకర్‌యాదవ్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర భవిషత్తు కోసం టీడీపీకే ఓట్లు వేయాలి

- మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్
- వైసీపీ నుంచి టీడీపీలోకి 200 కుటుంబాలు చేరిక



టీడీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న శ్రావణ్‌కుమార్

ఫిరంగిపురం, మార్చి 10 : మండలంలోని మేరికపూడి గ్రామంలో ఆదివారం వైసీపీకి చెందిన రెండు వందల కుటుంబాలు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రావణ్‌కుమార్ ప్రతి ఓటరుకు తెలుగు దేశం జెండాలు కప్పి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిషత్తు కోసం టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. సొంత చెల్లి తల్లిని పారద్రోలిన వాడు రాష్ట్రాన్ని ఎలా రక్షిస్తారని ప్రశ్నించాడు. సొంత బాబాయిని చంపితే సీబీఐ కేసు వద్దు అని చెప్పిన జగన్ రెడ్డి, ప్రజల అవసరాలు ఎలా తీరుస్తాడని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వచ్చే 27 పథకాలు రద్దు చేసి ఆ వర్గాలకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. క్రైస్తవుడని చెప్పుకొని రాష్ట్రంలో దౌర్జన్యాలు దగాల చేయటం ఏమిటని శ్రావణ్ ప్రశ్నించారు. మరొకసారి జగన్‌ను నమ్మి ప్రజలు మోస పోవద్దని ఆయన వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని దళితులపై దాడులు పెరిగిపోయాయని, ప్రజాస్వామ్యం అబాసు పాలైందని, దళితుల్ని చదువుకు దూరం చేశాడని శ్రావణ్ కుమార్ అన్నారు. దళితులు ప్రశ్నిస్తే అరెస్టులు చేయటం వైసీపీ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. టీడీపీ జిల్లా నాయకులు కొత్తపల్లి కోటేశ్వరావు, నాయకులు, మండవ నరసింహారావు, చెక్కా హనుమంతురావు, అబ్రహం, టి.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

గుంటూరు, మార్చి 10: ప్రియురాలు వేధింపులు భరించలేక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుడంపాడు శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చేబ్రోలు మండలపరిధిలోని వేజెండ్ల గ్రామానికి చెందిన తల్లా ఏడుకొండలు హైద్రాబాదులో టీసీఎస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. తనతో పాటు చదువుకున్న కృష్ణాజిల్లా ఏ కొండూరు మండలానికి చెందిన యువతి కూడా ఏడుకొండలు పనిచేసే కంపెనీలో పని చేస్తోంది. ఈ క్రమంలో ఇద్దరు ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకోవాలని కూడా అనుకున్నారు. హైదరా బాదులో కొంత కాలంగా వీరు సహజీవనం చేస్తున్నారు. అయితే వారి మధ్య బేధాభిప్రాయాలు రావడంతో తనను ఆమె వేధిస్తోందని ఏడుకొండలు వాపో యాడు. గత నెలలో ఏడుకొండలుపై హైదరాబాద్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు పెట్టిందని, తాజాగా పోలీస్‌స్టేషన్‌లో మరో ఫిర్యాదు చేసినట్లు తెలి సింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం బుడంపాడు సమీపంలోని ఓ కళాశాల సమీపంలో ఏడుకొండలు పురుగుమందు తాగి సెల్ఫీవీడియో తీసి బంధువులకు పంపాడు. వారు ఏడుకొండలును గుర్తించి జీజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





ఆహారం పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌లు

తెనాలి, మారీసుపేట మార్చి 10: పేద ప్రజల కోసం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ల సేవలు కొనసాగుతున్నాయని టీడీపీ నాయకులు అన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సౌజన్యంతో స్థానిక మార్కెట్ సెంటరులోని అన్న క్యాంటీన్‌లో, శివాజిచౌక్‌లో అన్న క్యాంటీన్‌లలో ఆదివారం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాదల కోటేశ్వరరావు, వెనిగళ్ళ శివప్రసాద్, గోగినేని రమేష్ క్రొత్తపల్లి రమేష్, సోమవరపు సాంబశివరావు, ముళ్ళపూడి వెంకట్, వెల్లంకి సాంబయ్య, అక్కిశెట్టి వెంకటేశ్వరావు, సంజయ్, కామేశ్వరావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కాకాని మల్లేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆలయ అధికారులు, పాలకవర్గ సభ్యులు

పెదకాకాని, మార్చి 10: పెదకాకానిలోని మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి కల్యాణ బ్రహ్మోత్సవంలో భాగంగా రథోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం 4.00 లకు స్వామి వారు గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవం మేళతాళాల, విచిత్ర వేషధారణల నడుమ వైభవంగా జరిగింది. ఉత్సవంలో ఆలయ ఉపకమిషనరు దాసర శ్రీరామ వరప్రసాదరావు, దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తొలుత భ్రమరాంబ అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారం దర్శనమిచ్చారు.

కొలకలూరులో అగస్త్యేశ్వరస్వామి...

తెనాలి రూరల్, మార్చి 10: శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ అగస్త్యేశ్వరస్వామివారి దివ్యరథోత్సవం కనులపండుగగా జరిగింది. మండలంలోని కొలకలూరులో గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా రథోత్సవాన్ని నిర్వహించారు. తెనాలి నియోజవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చేబ్రోలు పురవీధులలో సాగుతున్న నాగేశ్వర స్వామి రథోత్సవం


చేబ్రోలులో నాగేశ్వర స్వామి..

చేబ్రోలు, మార్చి 10: చేబ్రోలులోని నాగేశ్వరస్వామి దివ్య రథోత్సవం ఆదివారం భక్తి శ్రద్ధలతో జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి గంగా పార్వతి సమేత నాగేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారి దివ్య రథోత్సవం చేబ్రోలు పురవీధులలో సాగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు చేబ్రోలు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలి

● మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్





నరేంద్రకుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన చేబ్రోలు వైసీపీ నాయకులు, పొన్నూరు 21వ వార్డులో భవిష్యత్తు గ్యారంటీపై ప్రచారం చేస్తున్న ధూళిపాళ్ళ వైదీప్తి

పొన్నూరు టౌన్, మార్చి 10: ప్రజలు బంగారు భవిష్యత్తు కోసం అరాచకాలు సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చింతలపూడిలో చేబ్రోలుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. చేబ్రోలు, కొత్తరెడ్డిపాలెంకు చెందిన గుడిపూడి శివప్రసాద్, కైతేపల్లి గౌతమ్, తాళ్లూరి మురళీకృష్ణ, కైతేపల్లి సుబ్రహ్మణ్యం, వీరనాల వెంకటేశ్, మురికిపూడి నాగేశ్వరరావు, మాచర్ల శ్రీనివాసరావు, చింతకుంట్ల రామకృష్ణ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నరేంద్ర కుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ పాలకులు చేసిన అరాచకాలకు ప్రజలు విసుగెత్తి టీడీపీవైపు చూస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నామన్నారు. ప్రజలు కూడా ఐదేళ్లపాలను పరిశీలించి రానున్న ఎన్నికలో టీడీపీ, జనసేన కూటమికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు మరోసారి మోసపూరిత హామీలు ఇచ్చి వైసీపీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలు నిత్యం చైతన్యవంతులై ఓటు అనే ఆయుధంతో వైసీపీ అరాచకాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో చేబ్రోలుకు చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్లలూరులో ప్రత్యేక పూజలు...

మండల పరిధిలోని వెల్లలూరులోని అంకమ్మతల్లి ఆలయంలో పొంగళ్ల మహోత్సవంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని పూజించారు. కార్యక్రమంలో తన్నీరు నాగరాజు, అంకమ్మరావు, వెంకటేశ్వర్లు, సారధీ, హరిప్రసాద్, నాగేశ్వరరావు, మురళి, ఉగ్ర నరసింహ, మొవ్వ వెంకట కృష్ణ, గనిపిశెట్టి రామకృష్ణ, గూడపాటి కాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనకు అండగా నిలవాలి: వైదీప్తి

పొన్నూరు టౌన్, మార్చి 10: పొన్నూరు ప్రగతి కోసం రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమికి అండగా నిలవాలని ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని 21వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధూళిపాళ్ళ వైదీప్తి వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మ్యానిఫెస్టో సూపర్-6 కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైదీప్తి మాట్లాడుతూ రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలివెళ్లిపోవటంతో యువత పక్క రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. అలాగే పెరిగిన చార్జీల భారంతో ప్రజల జీవనం ఇబ్బందిగా మారిందన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన కూటమికి అండగా నిలిస్తే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

'కాలనీల సమస్యలను పరిష్కరిస్తా'

పెదకాకాని, మార్చి 10: మీ కాలనీ సమస్యలను సత్వరం పరిష్కరిస్తాం... వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ను గెలిపించాలని కోరారు. ఆదివారం పెదకాకాని సమీపంలోని సుందరయ్య కాలనీ, వెంగళరావునగర్, స్వర్ణపురి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ ప్రజలతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మార్కండేయులు, వీరేళ్ల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యకు పరిష్కారం

● నూతన పైపుల ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పైపులను మారుస్తున్న సిబ్బంది

తెనాలి క్రైం, మార్చి 10: కలుషిత నీటి సరఫరాపై మున్సిపల్ అధికారులు ఆదివారం స్పందించారు. పట్టణంలోని రామలింగేశ్వరపేట తోటవారి 1వ వీధిలో తాగునీటి పైపుల్లో కలుషిత నీరు వస్తుండటంతో ఆ ప్రాంత వాసులు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా స్పందించలేదు. ఈ సమస్యపై ఆంధ్రజ్యోతిలో మళ్లీ మురుగునీరు కథనం రావటంతో మున్సిపల్ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కుళాయి పైపులు తుప్పుపట్టి దెబ్బతినడంతో వాటిలో మురుగునీరు చేరుతోంది. వీటిని గుర్తించి వాటి స్థానంలో కొత్త పైపులు వేశారు. దీంతో ఈ ప్రాంతంలో కలుషితనీటి సమస్య తీరింది. పట్టణంలో చాలా ప్రాంతాల్లో మురుగునీటి కాల్వల్లోనే గతంలో తాగునీటి పైపులు బిగించారు. ప్రస్తుతం అవి తుప్పుపట్టి లీకులు ఏర్పడి ఆ మురుగునీరు తాగునీటి పైపుల్లో చేరుతోంది. దీంతో గృహాల్లోకి కలుషిత నీరు సరఫరా జరుగుతోంది. మున్సిపల్ అధికారులు వీటిని గుర్తించి వాటి స్థానంలో ప్లాస్టిక్ పైపులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పట్టణంలో పోలీసుల కవాతు



కవాతు చేస్తున్న పోలీసులు

తెనాలి, మారీసుపేట మార్చి 10: పట్టణంలో త్రీటౌన్ పరిధిలో ఎలక్షన్ల నిమిత్తం ముందస్తుగా పోలీసులు, స్పెషల్ ఫోర్స్ సిబ్బందితో సమస్యాత్మక ప్రాంతాలైన యడ్ల లింగయ్య కాలనీ, చెంచుపేట, ఇందిరానగర్, మారీసుపేట, కబేళా వంతెన ఏరియాలలో శనివారం అర్ధరాత్రి సీఐ రమేష్‌బాబు, ఎస్సై పరమేశ్వరావు, సిబ్బందితో కలసి పట్టణంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సీఐ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రజలు, అన్ని పార్టీల వారు సహకరించాలని కోరారు.

13న జరిగే సమావేశాన్ని జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్

తెనాలి, మారీసుపేట మార్చి 10: ఈ నెల 13వ తేదీన గుంటూరులో జరిగే సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండని పార్టీ కార్యకర్తలకు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల మార్చి 13వ తేదీన మల్లయ్యలింగం భవన్, గుంటూరులో జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, బొల్లిముంత కృష్ణ, కనపర్తి బెనహర్, మద్దినేని కిరణ్, పాశం వెంకటేష్, యశ్వంత్, శేఖర్‌లు పాల్గొన్నారు.

రేపు టీడీపీ ఆధ్వర్యంలో రోడ్ షో

పొన్నూరు టౌన్, మార్చి 10: తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటరీ స్థాయి నాయకుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జనసేన ఆధ్వర్యంలో మంగళవారం 19 గ్రామాలలో రోడ్‌షో మంగళవారం జరగనున్నట్లు టీడీపీ, కార్యాలయ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. ఉదయం 8గంటలకు బ్రాహ్మణకోడూరులో ప్రారంభమయ్యే ద్విచక్రవాహన ర్యాలీ వెల్లలూరు, మామిళ్లపల్లి, మునిపల్లె, పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి, తాళ్లపాలెం, అల్లూరు, కొండమూడి, నిడుబ్రోలు, వడ్డిముక్కల, మాచవరం, ములుకుదురు, నండూరు, పెద్దపాలెం, వల్లభరావుపాలెం, సీతరామపురం, ఉప్పరపాలెం, కసుకర్రు గ్రామాల మీదుగా సాగనున్నదని తెలిపారు. ర్యాలీలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీకి టీడీపీ, జనసే కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా బోధన

● నెహ్రూనికేతన్ 50 ఏళ్ల ప్రస్థానంపై ప్రకాశరావు

తెనాలి అర్బన్, మార్చి 10: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యాబోధన చేస్తున్నామని నెహ్రూనికేతన్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డీవీ ప్రకాశరావు చెప్పారు. నెహ్రూనికేతన్ 50 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ తమ ఉన్నతికి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులందరి సహకారం ఎంతో ఉందన్నారు. విద్యా రంగంలో ఎంతో పోటీ నెలకొని ఉందని దానిని అధిగమించి ఉన్నత విద్యా సంస్థగా తీర్చిదిద్దామన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కావాల్సిన విద్యా ప్రణాళికలు అవలంభిస్తున్నామన్నారు. ఎండీ మురళీకాంత్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ విద్యార్థులు ఆసక్తిని గమనించి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. 50 ఏళ్ల పయనంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థిని ఆత్మహత్య

తెనాలి రూరల్, మార్చి 10: ఇంటర్మీడియట్ పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తాయన్న భయంతో ఓ విద్యార్థిని ఎలుకల మందు తిని ఆత్మహత్యకు పాల్పడినట్లు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు చెప్పారు. మండలంలోని జగ్గడిగుంటపాలెం గ్రామానికి చెందిన కారంశెట్టి మేఘన (17) ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈ క్రమంలో తనకు మార్కులు తక్కువగా వస్తాయన్న భయంతో గురువారం ఎలుకలమందు తిని ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. శనివారం రాత్రి చికిత్సపొందుతూ బాలిక మృతిచెందింది. మృతురాలి తండ్రి శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ఆటో

తెనాలి రూరల్, మార్చి 10: ఓ ఆటో అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ పి. కోటేశ్వరరావు తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామానికి చెందిన చరకాల శివకృష్ణ తెనాలి నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా సంగంజాగర్లమూడి వద్ద ఎదురుగా వేగంగా వస్తున్న ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనదారుడు శివకృష్ణ తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతడిని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రి నుంచి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామానికి చెందిన చరకాల శివకృష్ణ తెనాలి నుంచి వడ్లమూడికి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. ఇదే క్రమంలో మార్గ మధ్యమైన సంగంజాగర్లమూడిలో అతడివాహనాన్ని ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టింది. దీంతో గాయాలతో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న ప్రసాదకుమారి

తెనాలి అర్బన్, మార్చి 10 : నాజరుపేటలో పేదలకు రత్నం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. బుర్రిపాలెం రోడ్డులోని యేసయ్య ప్రార్థనా మందిరంలో ట్రస్ట్ అధ్యక్షుడు దేవరపల్లి టైటాస్, డైరెక్టర్ ప్రసాద కుమారి, గడ్డం ఎలీషా తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

సావిత్రీబాయిపూలేకు ఘన నివాళి

తెనాలి అర్బన్, మార్చి 10: మార్కెట్ సెంటర్‌లోని బీసీ సంఘ కార్యాలయంలో ఆదివారం మహిళాభ్యుదయానికి కృషిచేసిన సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంఘ నాయకులు మేడిబోయిన గంగాయాదవ్ అధ్యక్షతన రాష్ట్ర సంఘ నేత అశోక్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలు చదువుకునేందుకు పాఠశాలలు నెలకొల్పారని, మహిళా సంక్షేమానికి ఎంతోగానో సేవ చేశారని చెప్పారు. రఘురామయ్య రవి, యలమంద, శ్రీను, బీష్మా పాములు, కాళిదాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సావిత్రిభాయిపూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

పొన్నూరు సీపీఐ కార్యాలయంలో..

పొన్నూరు టౌన్, మార్చి 10: స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సమితి సభ్యురాలు అంగలకుదురు దుర్గాభవాని అన్నారు. సావిత్రీబాయిపూలే 127వ వర్ధంతి ఆదివారం సీపీఐ కార్యాలయంలో జరిగింది. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మహిళల విద్యాభివృద్ధి, హక్కుల సాధన కోసం సావిత్రీబాయి పూలే చేసిన పోరాటాన్ని మననం చేసుకున్నారు. విద్య ద్వారానే ప్రగతి సాధ్యం అని గుర్తించి మొదటి పాఠశాలను స్థాపించారని కొనియాడారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు లక్ష్మీ, షేక్ బేగం, విజయలక్ష్మి, చెంచులక్ష్మి, హసీనా తదితరులతోపాటు ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు పాల్గొన్నారు.